సంపుటి 7, సంచిక 05
సెప్టెంబరు 01 - 15, 2026
ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## తిరుగులేని దేశాభివృద్ధికి నాంది

ఎర్రకోట నుంచి 13వ సారి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి భారతదేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చాలనే ఆశయంతో అభివృద్ధి కోసం 'సప్తధార' మార్గసూచిని ఆవిష్కరించారు. సెమీకండక్టర్ల నుంచి రక్షణ రంగ విప్లవం వరకు అన్ని రంగాల్లోనూ రూపుదిద్దుకుంటున్న ఆత్మనిర్భర్ భారత్ సువర్ణ దృశ్యాన్ని కూడా ఆవిష్కరించారు.

Follow Us @NISPIBIndia

# వికసిత భారత్

## సాధనకు కదలి రండి



*ఎర్రకోట వేదికగా ఇది మరపురాని స్వాతంత్ర్య దినోత్సవం. మనకు స్వాతంత్ర్యాన్ని సాధించిన మహానుభావుల ధైర్యాన్ని, త్యాగాన్ని ఈరోజు మనకు గుర్తు చేస్తుంది. ప్రతి సవాలును ఎదుర్కొనేందుకు, ఐక్యతా బంధాలను బలపరచుకునేందుకు, దేశం కోసం అంకితమయ్యేందుకు త్రివర్ణ పతాకం మనకు స్ఫూర్తినిస్తుంది. సమయం మనది, అవకాశం మనది, సంకల్పం మనది, రండి... అందరం కలసికట్టుగా 'వికసిత్ భారత్'ను నిర్మిద్దాం....*

*ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.*



# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 7, సంచిక 05 | సెప్టెంబరు 1-15, 2026



సంపాదకులు
ధీరేంద్ర ఓఝా
ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,
పత్రికా సమాచార కార్యాలయం,
న్యూఢిల్లీ

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్
సంతోష్ కుమార్

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్
పవన్ కుమార్

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్స్
అఖిలేష్ కుమార్
చందన్ కుమార్ చౌదరి

లాంగ్వేజ్ ఎడిటర్లు
సుమిత్ కుమార్ (ఇంగ్లీష్)
రజనీశ్ మిశ్రా (ఇంగ్లీష్)
నదీమ్ అహ్మద్ (ఉర్దూ)

సీనియర్ డిజైనర్
ఫూల్ చంద్ తివారీ

డిజైనర్స్
అభయ్ గుప్తా
సత్యమ్ సింగ్




13 భాషల్లో అందుబాటులో ఉన్న 'న్యూ ఇండియా సమాచార్' చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

'న్యూ ఇండియా సమాచార్' పాత సంచికలను చదవటానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in.archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు 'X' లో @NISPIBIndiaను అనుసరించండి.

## లోపలి పేజీల్లో...

80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు — ముఖపత్ర కథనం

### 2047 లక్ష్య సాధన 'సప్త ధార'ల శక్తి

గత 12 ఏళ్లలో 'దేశమే ప్రథమం' అనే నినాదంతో అభివృద్ధికి నూతన అధ్యాయం రూపుదిద్దుకుంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యానికి ఇది పునాదిగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఆగస్టు 15న ఎర్రకోట నుంచి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. కొత్త కార్యక్రమం 'సప్త ధార'కు పిలుపునిచ్చారు. దీనితో ఎర్రకోట నుంచి ఆయన చేసిన 13వ ప్రసంగం దేశ అవిశ్రాంత ప్రయాణానికి అపూర్వ వేడుకగా నిలిచింది... |10-29



దేశ విభజన విషాదాల స్మృతి దినం

**భారతదేశ ఐక్యత, సమగ్రత, శాంతిని కాపాడాలనే బలమైన సంకల్పం**

దేశ విభజన నాటి వేదనను, ప్రజల కష్టాలను, త్యాగాలను స్మరించుకునేందుకు ఏటా ఆగస్టు 14న నిర్వహించే 'దేశ విభజన విషాదాల స్మృతి దినం' తోటివారి పట్ల సానుభూతిని తెలియజేస్తుంది. |30-31





**ఉచితంగా యూపీఐ సేవల కొనసాగింపు**

సాధారణ వినియోగదారులు, వ్యక్తుల మధ్య (పీ2పీ) జరిగే లావాదేవీలకు యూపీఐ సేవలు ఉచితంగానే కొనసాగుతాయి. డిజిటల్ సేవలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వ్యాపారులకు మాత్రమే వర్తిస్తుందని, వినియోగదారులకు కాదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. |38


సంక్షిప్త సమాచారం |4-5

**వ్యక్తిత్వం: ఆశా భోంస్లే**
మధురమైన స్వరంతో కోట్లాది మంది హృదయాలను గెలిచిన మహిళ |6

**అనుకూలమైన పర్యావరణ వ్యవస్థతో పారిశ్రామిక విప్లవానికి నూతన ముందడుగు**
ఆంధ్రప్రదేశ్‌కు అభివృద్ధి ప్రాజెక్టులను బహుమతిగా ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ |32-34

**గువాహటి-తేజ్‌పూర్ హైవే & గోవర్ధన్ కు ఆమోదం...**
కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు |35

**ప్రతి నిర్ణయానికి పునాది - 'యువత'**
ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో పీఎం నరేంద్ర మోదీ ప్రసంగం |36-37

**అభివృద్ధి చెందిన భారత్ కు శారీరక, మానసిక ఆరోగ్యం అత్యంత కీలకం**
వికసిత్ భారత్ సంకల్పం కోసం 'నషా ముక్త యువ అభియాన్' ప్రారంభం... |39

**భవిష్యత్ తరాలకు స్ఫూర్తి సందేశం**
సీడబ్ల్యూజీ పతక విజేతలతో పీఎం నరేంద్ర మోదీ సమావేశం |40-41

**ఎ లెగసీ ఫర్ ఇండియన్ డెమోక్రసీ అండ్ సొసైటీ**
మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆత్మకథ ఆవిష్కరణ |42


స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**వికసిత్ భారత...**
అభివృద్ధి, సంక్షేమమే కీలక లక్ష్యాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రాథమిక విధులను నెరవేర్చాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.. |7-9


**Published:** Kanchan Prasad, Director General, on behalf of Central Bureau of Communication
**Communication Address :** Room No–1077, Soochna Bhawan, CGO Complex, New Delhi -110003.
**E-Mail : response-nis@pib.gov.in, RNI No. :** DELENG/2020/78811

# సంపాదకీయం...

## ఎర్రకోట నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు
## సప్త ధార, వికసిత భారత్‌పై దృష్టి; యువతకు ఉచిత శిక్షణ

**వందేమాతరం,**

ఎర్రకోట నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన 13వ ప్రసంగం చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఎర్రకోట వేదికగా 'వందేమాతరం' నినాదం ప్రతిధ్వనించింది. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించటం ఖాయమని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనకు తయారీ రంగం, డిజిటల్ లావాదేవీలు, ఆధునిక మౌలిక వసతుల వంటి రంగాల్లో దేశం ఇప్పటికే అద్భుతమైన పురోగతిని సాధించిందని తెలిపారు. తొలి హైడ్రోజన్ రైలు ప్రారంభం, అణుశక్తిలో స్వావలంబన దిశగా తీసుకున్న చర్యలు ఈ పురోగతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ఈ ప్రసంగం ప్రధాన ఉద్దేశం 'సప్త ధార'కు పిలుపునివ్వటం. ఇది దేశ నిర్మాణంలోని ఏడు కీలక అంశాలను తెలియజేస్తుంది: తయారీ శక్తి, వ్యవసాయం, ఆహార ఉత్పత్తి, సాంకేతికత, ఆవిష్కరణలు, గతి శక్తి, రక్షణ శక్తి, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, భారత సాంస్కృతిక శక్తి. ఈ ఏడు శక్తులు అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణ సంకల్పాన్ని వేగవంతం చేస్తాయి.

ఈ ప్రయాణంలో యువతే కీలక శక్తి అని అభివర్ణిస్తూ... రాబోయే సంవత్సరంలో కోటి మంది యువకులకు ఏఐ శిక్షణ ఇవ్వాలనే లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నిర్దేశించారు. వివిధ పోటీ పరీక్షల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్‌ను అందించాలని పిలుపునిచ్చారు. 2030లో కామన్వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యమివ్వటం, దేశంలో పెరుగుతున్న క్రీడా స్థాయికి, యువతలోని అపారమైన సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది.

మాదకద్రవ్యాల రహిత భారత్ కోసం ప్రత్యేకంగా 100 వారాల ప్రచారం, నక్సలిజం సైద్ధాంతిక మూలాలను నిర్మూలించే వ్యూహం, బలమైన పౌర రక్షణ వ్యవస్థను కల్పించటం వంటివన్నీ సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన సమాజానికి ఆధారంగా నిలుస్తాయి. మహిళా సాధికారతపై ప్రభుత్వానికున్న నిబద్ధతను ప్రతిబింబిస్తూ... 'నారీ శక్తి వందన్ అధినియం'ను త్వరగా అమలు చేయటంలో సహకరించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. జనాభా లెక్కల సమయంలో సరైన సమాచారాన్ని అందించాలనే పిలుపు, 'పంచ్ ప్రాణ్' పౌరుల్లో కర్తవ్య భావాన్ని నింపాయి. మొత్తంగా సంకల్పం, అంకితభావం, సమష్టి కృషికి ఈ ప్రసంగం పిలుపునిచ్చింది. ఇదే ప్రస్తుత సంచిక ముఖపత్ర కథనంగా మారింది.

తన గాత్రంతో కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న ఆశా భోంస్లే గురించి వ్యక్తిత్వం విభాగంలో చదవండి. ఈ పక్షం రోజుల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన ప్రజా కార్యక్రమాలు, ముఖ్యమైన మంత్రిమండలి నిర్ణయాలను సంచికలో పొందుపరిచాం. లోపలి పేజీలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వద్దకు ఉత్సాహంగా తరలివచ్చిన భారీ జనసందోహానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలను పాఠకులు చూడవచ్చు. ఇక వెనుక కవర్ పేజీలో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన 'సారనాథ్ ప్రాచీన బౌద్ధ క్షేత్రం' గురించి ప్రత్యేక విషయాలను అందించాం.

***మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.***



*(ధీరేంద్ర ఓఝా)*

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**
*https://newindiasamachar.pib.gov.in/*

# మెయిల్ బాక్స్






## సమాచారానిచ్చే, విశ్వసనీయమైన, ఉపయోగకరమైన పత్రిక

సమాచారానిచ్చే, విశ్వసనీయమైన, ఉపయోగకరమైన పత్రిక న్యూ ఇండియా సమాచార్. యూపీఎస్సీ పరీక్షల సన్నద్ధతలో ఇది నాకు ఎంతగానో సహకరిస్తుంది. ముఖ్యంగా వివిధ ప్రభుత్వ పథకాలపై సమగ్ర దృక్పథాన్ని, అవగాహనను పెంపొందించుకోవటంలో ఇది ఉపయోగపడుతుంది. 'న్యూ ఇండియా సమాచార్' బృందానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.


**ప్రిన్స్ కుమార్ సింగ్**
ps0488034@gmail.com


## వివిధ పోటీ పరీక్షల కోసం సన్నద్ధమయ్యే విద్యార్థులకు విశ్వసనీయ సమాచారం

న్యూ ఇండియా సమాచార్ పత్రికలో ప్రచురితమయ్యే కథనాలు సరళమైన భాషలో ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తాయి. భారతదేశ అభివృద్ధికి సంబంధించిన వివిధ కోణాలను అర్థం చేసుకోవటానికి ఈ పత్రిక సహాయపడుతుంది. ఇది విజ్ఞానాన్ని అందించటమే గాక, చదవటానికి సులభంగా ఉంటుంది. సివిల్ సర్వీసెస్ (యూపీఎస్సీ), ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ప్రామాణికమైన సమాచారానికి కీలక వనరుగా 'న్యూ ఇండియా సమాచార్' ఉపయోగపడుతుంది. దేశ పురోగతిపై ఎప్పటికప్పుడు పాఠకులకు సమాచారాన్ని అందించటమే కాక, అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణానికి దోహదపడేలా ప్రతి పౌరుడికి స్ఫూర్తిని కలిగిస్తుంది.


ashishprabhatmishra@gmail.com


## సులభంగా అర్థమయ్యేలా ఫొటోలు, వాస్తవాల ఆధారంగా సమాచారం

ఆగస్టు 01-15, 2026 నాటి న్యూ ఇండియా సమాచార్ సంచిక నాకు చాలా ఉపయోగకరంగా అనిపించింది. ముఖ్యంగా ముఖపత్ర కథనం ఎంతో బాగుంది. ఈ వ్యాసం సమాచారంతో కూడిన, స్ఫూర్తిదాయకంగా, అద్భుతంగా ఉంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో భారత అభివృద్ధి ప్రయాణాన్ని సమర్థవంతంగా అందించటంతో పాటు వికసిత భారత్ దృక్పథాన్ని బలోపేతం చేసింది. ఫొటోలు, వాస్తవాలతో కూడిన సమాచారం... మరింత ఆకర్షణీయంగా, సులభంగా అర్థమయ్యేలా ఈ కథనాన్ని మలచింది.


**వడవల్లి శ్రీధర్**
vsdhar121@gmail.com


## ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా విధానాలు, సమకాలీన విషయాలపై అద్భుతమైన సమాచారం

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రికను క్రమం తప్పకుండా చదువుతాను. ఇది ఎంతో సమాచారాన్ని అందిస్తుంది. ముఖ్యంగా భారత ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా విధానాలు, సమకాలీన విషయాల గురించి ఇది అద్భుతమైన సమాచారాన్ని అందిస్తుంది.


**హర్షద్ మక్వానా**
harshmak161184@gmail.com


## జ్ఞానం, నైపుణ్యాభివృద్ధికి తోడ్పాటు

నేను క్రమం తప్పకుండా న్యూ ఇండియా సమాచార్ పత్రికను చదువుతాను. ఇది సమాచారాన్ని అందించటంతో పాటు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరాలను తెలియజేస్తుంది. ఇది నా వ్యక్తిగత ఎదుగుదలతో పాటు జ్ఞాన, నైపుణ్యాభివృద్ధికి కూడా ఎంతగానో దోహదపడుతుంది. ఈ పత్రికను చదవటం, దీని నుంచి నేర్చుకోవటం నాకు ఎంతో ఆనందంగా ఉంటుంది.


**భాస్కర్ సింగ్ మహర్**
bhaskarmahar65@gmail.com



ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా: రూమ్ నంబర్ -1077, సూచనా భవన్, సీజీఓ కాంప్లెక్స్, న్యూఢిల్లీ - 110003
E-Mail: response-nis@pib.gov.in

# సంక్షిప్త సమాచారం




## ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే ఇబ్బంది, పొడవైన క్యూలైన్ల నుంచి విముక్తి

**ఉమాంగ్ యాప్‌లో 2,575 సేవలు; డిజిలాకర్‌లో 72 కోట్ల మంది వినియోగదారులు**

భారత ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' కార్యక్రమం, డిజిటల్ సేవల విస్తరణ వల్ల ప్రజలు ఇకపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఇంట్లో నుంచే సౌకర్యవంతంగా డిజిటల్ సేవలను పొందవచ్చు. ఆధార్, ఉమాంగ్, డిజిలాకర్, కామన్ సర్వీస్ సెంటర్లు (CSCs), ఈ-సంజీవని వంటి సేవలను ప్రజలు సులభంగా వినియోగించుకుంటున్నారు.

రాజ్యసభకు ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ అందించిన సమాచారం ప్రకారం.. దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 109 కోట్లు దాటగా, 144 కోట్లకు పైగా ఆధార్ నంబర్లు జారీ అయ్యాయి. ఈ వేదికలో 71.66 కోట్లకు పైగా వినియోగదారులు నమోదై ఉన్నారు. 2,822 నమోదిత జారీ సంస్థల ద్వారా 936.03 కోట్లకు పైగా పత్రాలు జారీ అయ్యాయి. యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూ-ఏజ్ గవర్నెన్స్ (ఉమాంగ్) యాప్ ద్వారా పౌరులకు మొత్తం 2,575 ప్రభుత్వ సేవలు అందుతున్నాయి.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజలీ యోజన

**51 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి, 28.4 లక్షల వ్యవసాయ పంపులకు సౌర విద్యుత్ సౌకర్యం**

పునరుత్పాదక ఇంధన ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో భాగంగా 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజలీ యోజన' (ఫిబ్రవరి 2024లో ప్రారంభమైంది) ద్వారా ఆగస్టు 10 నాటికి 51.27 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఈ పథకం ద్వారా 41.76 లక్షల రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. ఈ కుటుంబాలకు రూ. 28,000 కోట్లకు పైగా సబ్సిడీలు అందాయి. రూ. 75,000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో ఒక కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయటమే ఈ పథకం లక్ష్యం. అదనంగా, దేశంలో సౌర శక్తిని ప్రోత్సహించే పీఎం కుసుమ్ పథకం ద్వారా జూలై 31, 2026 నాటికి 28.4 లక్షల సాగునీటి పంపులకు సౌర విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు.



## అరుణాచల్ ప్రదేశ్ లోని 'గ్లావ్ సరస్సు': భారతదేశపు 101వ రామ్‌సర్ సైట్

పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణ, సుస్థిరాభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత ఫలితంగా, అరుణాచల్ ప్రదేశ్ లోని గ్లావ్ సరస్సును ఆ రాష్ట్రంలోనే తొలి, భారతదేశంలో 101వ రామ్‌సర్ సైట్‌గా ప్రకటించారు. 2014లో దేశంలో కేవలం 26 రామ్‌సర్ సైట్లు మాత్రమే ఉండగా, కేవలం 12 ఏళ్ల వ్యవధిలోనే ఆ సంఖ్య 101కి పెరిగింది. కామ్లాంగ్ టైగర్ రిజర్వ్, వన్యప్రాణుల అభయారణ్యం పరిధిలోని గ్లావ్ సరస్సు, తూర్పు హిమాలయాల్లోని స్వచ్ఛమైన మంచినీటి సరస్సు. జీవవైవిధ్యానికి ప్రధాన కేంద్రంగా ఉంది.



ఏడాది పొడవునా ప్రవహించే జీవనదుల ద్వారా నీటి లభ్యత ఉండే ఈ సరస్సు చుట్టూ దట్టమైన వృక్ష సంపద ఉంది. ఈ చిత్తడి నేల ప్రాంతం 150కి పైగా వృక్ష జాతులకు, 49 రకాల పుష్ప జాతులకు నిలయం.



## సైబర్ నేరాలపై ఉక్కుపాదం

### 3,700లకు పైగా మోసపూరిత, నకిలీ యాప్‌లను నిషేధించిన ప్రభుత్వం

ప్రజల సౌకర్యార్థం భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C).. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (cybercrime.gov.in)ను ప్రారంభించింది. నకిలీ లోన్ యాప్‌లతో సహా మొత్తం 3,718 మోసపూరిత మొబైల్ యాప్ లను ఐటీ చట్టం-2000 ప్రకారం నిలిపివేశారు. లోక్ సభలో అందించిన సమాచారం ప్రకారం.. మోసానికి గురైన నిధుల నష్టాన్ని తగ్గించేందుకు, ఆర్థిక మోసాలను వెంటనే నివేదించడానికి 'సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' 2021లో ప్రారంభమైంది. దీని ద్వారా జూన్ 30, 2026 నాటికి 32.80 లక్షలకు పైగా ఫిర్యాదుల్లో రూ. 11,158 కోట్లకు పైగా మొత్తం ఆదా అయింది. జూన్ 30, 2026 నాటికి ప్రభుత్వం 15.75 లక్షలకు పైగా సిమ్ కార్డులను, 5.77 లక్షలకు పైగా ఐఎమ్ఈఐ నంబర్లను నిలిపివేసింది.







## ఆస్ట్రేలియాకు ఎగుమతి అయిన జీఐ

### గుర్తింపు పొందిన మిథిలా మఖానా

బీహార్ లోని దర్భంగా జిల్లాలో నేరుగా రైతుల నుంచి సేకరించిన 18 మెట్రిక్ టన్నుల జీఐ గుర్తింపు పొందిన మిథిలా మఖానా ఆస్ట్రేలియాకు ఎగుమతి అయింది. సముద్ర మార్గం ద్వారా తొలి వాణిజ్య సరకు రవాణా జరిగింది. APEDA ద్వారా జరిగిన ఈ ఎగుమతితో ప్రస్తుత మార్కెట్ ధర కన్నా దాదాపు 18% ఎక్కువ ఆదాయాన్ని రైతులు పొందగలిగారు. బీహార్ కు చెందిన ఈ కీలక జీఐ ఉత్పత్తికి అంతర్జాతీయంగా గుర్తింపును పెంచటానికి, రైతుల ఆదాయ అవకాశాలను మెరుగు పరిచేందుకు దర్భంగా మఖానా రైతుల నుంచి సేకరించిన ఈ సరకు తోడ్పడుతుంది.

భారతదేశవ్యాప్తంగా మఖానా ఉత్పత్తిలో బీహార్ వాటా దాదాపు 85 శాతం. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయటానికి జూలై 2025లో మఖానా కోసం ప్రత్యేకంగా హెచ్ఎస్ కోడ్ అమల్లోకి వచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో యూఎస్ఏ, మధ్యప్రాచ్యం, ఆఫ్రికాతో సహా 20కి పైగా ప్రపంచ దేశాలకు 7,000 మెట్రిక్ టన్నులకు పైగా మఖానా, విలువ ఆధారిత మఖానా ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేసింది.



### చండీగఢ్, దాద్రా, నగర్ హవేలీలో e-రూపీ ఆధారిత డీబీటీ

ఇకపై కేంద్రపాలిత ప్రాంతాలైన చండీగఢ్, దాద్రా, నగర్ హవేలీలో ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నా యోజన (పీఎంజీకేఏవై) ద్వారా అందించే సబ్సిడీలను e-రూపీ రూపంలో అందజేస్తారు. నిర్దిష్ట వ్యక్తికి, నిర్దిష్ట ప్రయోజనానికి మాత్రమే ఉపయోగపడే డిజిటల్ వోచర్ e-రూపీ.

పీఎంజీకేఏవై పథకం లబ్ధిదారులు ఈ సబ్సిడీని నేరుగా తమ డిజిటల్ రూపాయి వాలెట్లలో పొందుతారు. ఈ నిధులను కేవలం జాబితా చేసిన విక్రేతల నుంచి ఆహార ధాన్యాలను కొనుగోలు చేయటానికి మాత్రమే ఉపయోగించవచ్చు. ఈ విధానం ద్వారా నగదు లావాదేవీలు, మధ్యవర్తుల ప్రమేయం తగ్గిపోవటంతో పాటు రాయితీ పంపిణీలో అక్రమాలకు అవకాశం చాలా వరకు తగ్గుతుంది. లావాదేవీలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం పర్యవేక్షించగలదు. గతంలో గుజరాత్, పుదుచ్చేరిలో కూడా ఈ విధానాన్ని అమలు చేశారు.





# మధుర స్వరంతో కోట్లాది మంది హృదయాలను గెలిచిన మహిళ

*మధురమైన గాత్రంతో, అసాధారణ ప్రతిభతో ఆశా భోంస్లే భారతీయ సంగీతాన్ని సుసంపన్నం చేశారు. ప్రతీ సంగీతానికి ఇట్టే సరిపోయే ఆమె అద్భుతమైన నేర్పు అందరి హృదయాలను గెలుచుకుంది. హిందీ, మరాఠీ, బెంగాలీ, తమిళం, గుజరాతీ వంటి వివిధ భాషలతో పాటు జానపద సంగీత రంగంలోనూ ఆమె చెరగని ముద్ర వేశారు. సాటిలేని ఆమె స్వరం, సంగీత వారసత్వం ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది. ఆమె కళా నైపుణ్యం భావితరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.*





**జననం: 8 సెప్టెంబర్ 1933 | మరణం: 12 ఏప్రిల్ 2026**

మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో సెప్టెంబర్ 8, 1933న మరాఠీ కుటుంబంలో జన్మించిన ఆశా భోంస్లే గళం.. కేవలం సంగీత స్వరాలను మాత్రమే కాదు, సజీవ భావోద్వేగాలను పలికించింది. ఆమె పాటలు ప్రేమ మాధుర్యాన్ని, విరహ వేదనను, ఆనందోత్సాహాలను, బాధను ప్రతిబింబించాయి. కేవలం వినటం మాత్రమే కాకుండా, అనుభూతి చెందటం ఎలాగో ఆమె పాటలు నేర్పించాయి. ఆమె తండ్రి ప్రఖ్యాత సంగీతకారుడు దీనానాథ్ మంగేష్కర్, ఆమె పెద్ద సోదరి ప్రఖ్యాత గాయని, భారతరత్న గ్రహీత లతా మంగేష్కర్. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన ఆమెకు చిన్నతనంలోనే సంగీతంతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. 1943లో ఆమెకు పదేళ్ల వయసులో పాటలు పాడటం ప్రారంభించి, తొంబై ఏళ్ల వయసు వరకు పడుతూనే ఉన్నారు. ఒక కళాకారిణిగా, వ్యక్తిగా ఎవరికీ తలవంచకుండా జీవితాన్ని గడిపారు.

పాప్ నుంచి గజల్ వరకు, డిస్కో నుంచి శాస్త్రీయ సంగీతం వరకు అన్ని రకాల సంగీతాలతోనూ ఆశా భోంస్లేకి పరిచయం ఉంది. ఎనిమిది దశాబ్దాలకు పైగా సాగిన ఆమె వృత్తి జీవితంలో ఎన్నో భారతీయ భాషల్లో వేలాది పాటలకు మధురమైన స్వరాన్ని అందించి, భారతీయ సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారు. ఆమె 12,000లకు పైగా పాటలు పాడారు. సంగీత రంగానికి ఆమె చేసిన అపారమైన కృషికి గుర్తింపుగా, పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, జాతీయ చలనచిత్ర పురస్కారంతో పాటు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు ఆమెను వరించాయి. సుదీర్ఘకాలం పాటు భారతీయ కళారంగాన్ని సుసంపన్నం చేయటంలో ఆమె ప్రత్యేక పాత్ర పోషించారు. ఆమె స్వరంలోని నిరాడంబరత, ఆప్యాయత నడవడికలోనూ కనిపించేవి. అనేక భాషల్లో పాటలు పాడటం ద్వారా భారతీయ సంగీతాన్ని, చలనచిత్ర రంగాన్ని ప్రపంచ వేదికపై అత్యున్నత స్థానంలో నిలిపారు.

ఏప్రిల్ 12, 2026న 92 ఏళ్ల వయసులో ఆమె కన్నుమూశారు. ఆమె మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలుపుతూ... "భారత్‌లోని అత్యంత ప్రఖ్యాత, బహుముఖ ప్రజ్ఞ గల స్వరాల్లో ఒకరైన ఆశా భోంస్లే జీ మృతి నన్ను తీవ్రంగా కలచివేసింది. దశాబ్దాల పాటు సాగిన ఆమె అసాధారణ సంగీత ప్రయాణం.. మన సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసింది. ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనన్ని హృదయాలను తాకింది. ఆమె గళం మధుర గీతాల ద్వారా, ఉత్సాహభరితమైన పాటల ద్వారా ఎప్పటికీ నిలిచిపోయే ప్రత్యేకతతో ఉండేది. ఆమెతో జరిగిన సంభాషణల జ్ఞాపకాలను నేను ఎల్లప్పుడూ పదిలంగా దాచుకుంటాను. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రియులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. ఆమె తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటారు. ఆమె పాటలు ప్రజల జీవితాల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి" అని అన్నారు.




స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం

# వికసిత భారత్...

## అభివృద్ధి, సంక్షేమమే అసలైన లక్ష్యాలు

***80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ నిర్మాణంలో ప్రతి ఒక్క పౌరుడి భాగస్వామ్యం గురించి ప్రస్తావించారు. స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే లక్ష్యంతో భారత్ ముందుకు సాగుతోందని ఆమె అన్నారు. యువత, మహిళలు, రైతులు, శాస్త్రవేత్తలు, కార్మికులు, క్రీడాకారులు, భద్రతా దళాలు, సమాజంలోని వివిధ వర్గాల కృషిని కొనియాడుతూ.. రాజ్యాంగ విలువలను కాపాడాలని, ప్రాథమిక విధులను నిర్వర్తించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.***

### స్వాతంత్ర్యానికి అసలైన అర్థం

స్వతంత్ర భారత భవిష్యత్తుకు దేశ ప్రజలందరూ రూపకర్తలు కావాలి. "భారతదేశ ప్రజలమైన మనం" కలలను సాకారం చేసుకోవటానికి అవకాశాలను వినియోగించుకోవటం, భారతదేశాన్ని అత్యుత్తమ దేశంగా తీర్చిదిద్దాలనే స్ఫూర్తితో శ్రమించటమే స్వాతంత్ర్యానికి అసలైన అర్థం.

### అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం

స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి అంటే 2047 నాటికి మనం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే దిశగా ముందుకు సాగుతున్నాం. అంత్యోదయ స్ఫూర్తితో, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని మనం నిశ్చయించుకున్నాం. మన సుసంపన్నమైన వారసత్వాన్ని, స్వాతంత్ర్య పోరాట ఆదర్శాలను అందిపుచ్చుకుంటూ ఆధునిక అభివృద్ధి బాటలో పయనిస్తున్నాం. **वयं राष्ट्रे जागृयाम पुरोहिताः** వేద సూక్తి... నిరంతరం అప్రమత్తంగా ఉంటూ దేశానికి అంకితభావంతో ఉండాలనే స్ఫూర్తినిస్తుంది.

### స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి

విభిన్న భావజాలాలు ఉన్నప్పటికీ స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన వారందరి లక్ష్యం ఒక్కటే... భారతావనికి స్వాతంత్ర్యం సాధించటం. 'స్వదేశీ ఉద్యమం' సమయంలో 'వందేమాతరం' జాతీయ గీతంగా మారింది. జాతిపిత మహాత్మా గాంధీ నాయకత్వంలో అంఖ్యాక పౌరులు స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు. సామాజిక సంస్కరణలు, దేశభక్తి ద్వారా బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ అత్యున్నత ఆదర్శాలను నెలకొల్పారు. మన దేశానికి స్వాతంత్ర్యాన్ని, పురోగతిని ప్రసాదించిన ఆదర్శాలకు మార్గదర్శకులైన భరతమాత ముద్దుబిడ్డలందరికీ నా నమస్కారాలు.

### దేశ విభజన విషాదాల స్మృతి దినం

ఆగస్టు 14వ తేదీని మనం 'దేశ విభజన విషాదాల స్మృతి దినం'గా పాటిస్తాం. దేశ విభజన సమయంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన లేదా చెల్లాచెదురై విషాదాన్ని భరించవలసి వచ్చిన

కోట్లాది మంది భారతీయులను ఈ సందర్భంగా మనం స్మరించుకుంటాం. మతపరమైన హింస కారణంగా, కోట్లాది మంది శరణార్థులయ్యారు. విభజన వేదనను అనుభవించాల్సి వచ్చింది. అయినప్పటికీ వారు గుర్తింపును కోల్పోలేదు.

## ఒక స్ఫూర్తిదాయకమైన విజయం

'భారత ప్రజల' చేత రూపొందించిన మన రాజ్యాంగం, పౌరుల భాగస్వామ్యంపై ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్య మాతృక అయిన భారతదేశ ప్రజల్లో ప్రజాస్వామ్య భాగస్వామ్య స్ఫూర్తి ఎల్లప్పుడూ ఉంది. మన దేశ ప్రజలు ఈ స్ఫూర్తిని సరికొత్త శక్తితో ముందుకు తీసుకువెళుతున్నారు. ప్రజా భాగస్వామ్యంతో జాతీయ ఉద్యమాలు ముందుకు సాగుతున్నాయి.

## మహిళల ఆర్థిక స్వావలంబన

మన కుమార్తెలు విద్యారంగంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచటంలో దోహదపడుతున్న 'డ్రోన్ దీదీ'ల నుంచి వైమానిక దళంలో ఫైటర్ కంబాట్ లీడర్లుగా మారుతున్న వారి వరకు వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో భారతదేశం గెలుచుకున్న మొత్తం 13 స్వర్ణ పతకాల్లో మన కుమార్తెలు 8 పతకాలను సాధించారు. మహిళల ఆర్థిక స్వావలంబన క్రమంగా పెరుగుతోంది.

## నారీ శక్తి వందన అధినియం

వివిధ రంగాల్లో మహిళలు నాయకత్వాన్ని అందిస్తున్నారు. ఓటు వేయడంలో పెరుగుతున్న మహిళల భాగస్వామ్యం మన గణతంత్ర రాజ్యానికి అద్భుతమైన విజయం. లోక్ సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించటానికి 2023లో 'నారీ శక్తి వందన అధినియం'కు ఆమోదం లభించింది.

## యువత: అత్యంత విలువైన ఆస్తి

దేశ మొత్తం జనాభాలో అరవై ఐదు శాతం మంది 35 ఏళ్ల కన్నా తక్కువ వయసు గలవారే. ఈ యువ జనాభా మనకు అత్యంత విలువైన ఆస్తి. మన దేశ యువత... ప్రతిభావంతులు, అంకితభావం, నైపుణ్యం కలవారు. వివిధ సమస్యలకు వినూత్నమైన, ఆచరణాత్మకమైన పరిష్కారాలను యువత రూపొందించటాన్ని చూస్తుంటే సమాజం పట్ల, దేశం పట్ల వారి నిబద్ధత నాకు స్పష్టంగా కనిపిస్తోంది.

## యువతకు ఎన్నో కొత్త అవకాశాలు

ప్రభుత్వ కార్యక్రమాలు, నూతన ఆర్థిక కార్యకలాపాలు యువతకు విస్తృత శ్రేణిలో కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. ఈ అవకాశాల గురించి యువత ఎప్పటికప్పుడు తెలుసుకోవటం ద్వారా విజయానికి కొత్త మార్గాలను



### విద్యార్థులు: భారతదేశ భవిష్యత్తుకు రూపశిల్పులు

మన విద్యార్థులు భారతదేశ భవిష్యత్తుకు రూపశిల్పులు. జాతీయ భద్రతకు... ప్రభుత్వం, సమాజం ఐక్యంగా ఉండటం ఎంత ముఖ్యమో, మన విద్యార్థుల వర్తమానాన్ని, భవిష్యత్తును కాపాడటానికి కూడా సమష్టి కృషి అంతే అవసరం. పబ్లిక్ పరీక్షలు విద్యార్థులకు అవకాశాలను కల్పిస్తాయి. అందువల్ల ఈ పరీక్షల్లో సంస్కరణలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సమగ్రమైన చర్యలు తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల్లో అక్రమాలను పూర్తిగా అరికట్టడం, యువతకు మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విశ్వసనీయమైన పరీక్షా వ్యవస్థను అందించటమే ఈ సంస్కరణల ఉద్దేశం.

సుగమం చేసుకోవచ్చు. మన యువత శారీరక, మానసిక ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు పునాది. యువత ఉత్సాహంతో ముందుకు సాగేలా చూడటం కుటుంబాలు, సమాజం బాధ్యత కూడా.

## సీనియర్ సిటిజన్ల కోసం చర్యలు

సీనియర్ సిటిజన్ల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. 70 ఏళ్లు, అంతకు పైబడిన సుమారు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ఏటా రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.

## నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఉత్సాహపూరిత వాతావరణం

భారతదేశాన్ని నక్సల్ రహిత దేశంగా మార్చటం ఒక గొప్ప విజయం. ఒకప్పుడు నక్సల్స్ ప్రభావానికి గురైన ప్రాంతాల్లో ఇప్పుడు ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఆ ప్రాంతాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి కొనసాగుతోంది. బస్తర్ ఒలింపిక్స్ లో క్రీడాకారులు పాల్గొన్నారు. బస్తర్ పండుమ్ లో కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలకు ప్రేక్షకులు పెద్దఎత్తున తరలివచ్చారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్: ఆధునిక భారత ఐక్యతా శిల్పి

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, విభజన తాలూకు తీవ్ర



పరిణామాలతో పాటు 500కి పైగా ఉన్న స్వదేశీ సంస్థానాలను నూతనంగా స్వతంత్రం పొందిన దేశంలో విలీనం చేయటం అసాధారణ సవాలు. రాజ సంస్థానాలను రద్దు చేసి, వాటిని మన స్వతంత్ర ప్రజాస్వామ్యంలో సర్దార్ పటేల్ విలీనం చేశారు. కృతజ్ఞత గల దేశం తరఫున, ఆధునిక భారతదేశ ఐక్యతా శిల్పి అయిన 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ పవిత్ర స్మృతికి నేను గౌరవపూర్వకంగా నివాళులు అర్పిస్తున్నా.

## విద్యారంగంలోలో సరికొత్త ప్రమాణాలు

మన దేశ ప్రజలు మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతిని జరుపుకుంటున్నారు. సామాజిక న్యాయం, విద్య, మహిళా సాధికారత, సమానత్వ రంగాలకు మహాత్మా పూలే, క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే చరిత్రాత్మకమైన సేవలందించారు. వారి ఆదర్శాలతో స్ఫూర్తిని పొంది, ఇటీవలి సంవత్సరాల్లో సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జాతీయ ప్రాధాన్యత లభించింది. మహిళా విద్యారంగంలో విజయాల నూతన ఘట్టాలు నమోదయ్యాయి.

## మన విదేశాంగ విధానానికి స్తంభాలుగా 'వసుధైవ కుటుంబకం' ఆదర్శాలు

మన విదేశాంగ విధానం జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుంది. శాంతి, సహకారం, సంభాషణ, 'వసుధైవ కుటుంబకం' (ప్రపంచమంతా ఒకే కుటుంబం) ఆదర్శాలు మన విదేశాంగ విధానానికి మూలస్తంభాలుగా ఉన్నాయి. ఆర్థిక సహకారాన్ని పెంపొందించేందుకు, పరస్పర సంబంధాలను మరింతగా బలోపేతం చేయటానికి అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను మేం కుదుర్చుకున్నాం.

## మన అసాధారణ సామర్థ్యానికి ప్రతీకలు

జాతీయ గౌరవాన్ని కాపాడేందుకు నిర్మించిన మరాఠా సైనిక సంప్రదాయానికి చెందిన పన్నెండు కోటలకు గతేడాది యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కింది. భగవాన్ బుద్ధుడు తొలి ప్రసంగం చేసిన స్థలమైన సారనాథ్... ఈ ఏడాది యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం సంపాదించుకుంది. భారతదేశంలో భగవాన్ బుద్ధునికి సంబంధించిన ఆధ్యాత్మిక స్మారక చిహ్నాలే గాక ఆత్మగౌరవాన్ని, మన ఘనమైన సంప్రదాయాలను కాపాడుకునేందుకు అవసరమైన శక్తిమంతమైన యుద్ధ సామర్థ్యాల ప్రతీకలూ ఉన్నాయి.

## పర్యావరణ పరిరక్షణకు ప్రపంచ దేశాల సహకారాలు

ఆధునిక అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్న తరుణంలో, పర్యావరణ పరిరక్షణకు ప్రపంచ స్థాయిలో భారత్ కీలక సహకారాన్ని అందిస్తోంది. మన దేశం 2030 నాటి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను (SDGs) నిర్ణీత గడువు కంటే ముందుగానే సాధించింది. ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన అభివృద్ధి శరవేగంగా ముందుకు సాగుతోంది.

## నూతన ఉపాధి అవకాశాల సృష్టి

మన దేశంలో జాతీయ రహదారులు, జలమార్గాలు, రైల్వేలు, విమాన మార్గాల వంటి ఆధునిక మౌలిక సదుపాయాల విస్తరణ అపూర్వమైన రీతిలో జరిగింది. ఇది నూతన పరిశ్రమలకు అవకాశాలను కల్పిస్తూ, సరికొత్త ఉద్యోగాలను సృష్టిస్తూ, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత పెంచుతోంది. ●

# 2047 దిశగా దృఢ సంకల్పమే సప్తధార బలం



***స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తుండగా- గత 12 ఏళ్లలో భారత ప్రగతి ప్రస్థానంపై సహజ సంతృప్తి సహా అత్యద్భుత.. ఆధునిక భారతావనికి రూపమివ్వాలనే దృఢ సంకల్పం కూడా ప్రస్ఫుటమైంది. ప్రజా ప్రయోజనాలపై అవగాహన గల నాయకత్వం ఉన్నపుడు దేశాభివృద్ధి కేవలం గణాంకాలకు పరిమితం కాబోదు. దేశాన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలనే ప్రజల సమష్టి సంకల్పం, సంపూర్ణ సంతృప్తి భావన నవ్యావిష్కరణలు, నవనిర్మాణంపై వారిలో చిగురించిన స్ఫూర్తిని మరింత ఉత్తేజితం చేస్తాయి. దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పానికి 'దేశమే ప్రథమం' తారక మంత్రంగా పుష్కర కాలం నుంచీ రచించిన ప్రగతి గాథలోని నూతనాధ్యాయం పునాదిగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 15న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధి దిశగా 'సప్త ధార' పేరిట 7 అంశాల కార్యాచరణను ప్రజల ముందు ఆవిష్కరించారు. తద్వారా తన 13వ ప్రసంగంతో అవిశ్రాంత దేశ భవిష్యత్ పయనానికి సిద్ధం కావాల్సిందిగా మేల్కొలుపు పలికారు.***



वन्दे मातरम्।
सुजलाम् सुफलाम्
मलयजशीतलाम्,
शस्यशामलाम् मातरम्।
वन्दे मातरम्।।

शुभ्रज्योत्स्ना पुलकितयामिनीम्,
फुल्लकुसुमित
द्रुमदलशोभिनीम्,
सुहासिनीम् सुमधुरभाषिणीम्,
सुखदाम् वरदाम् मातरम्।
वन्दे मातरम्।



ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా ఎర్రకోట ప్రాంగణానికి చేరుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతూ సమష్టి సంకల్పం, స్ఫూర్తితో నిండిన వాతావరణంలో ఆలపించిన 'వందేమాతరం' గేయం ఆ ప్రాంతమంతటా నవ్యోత్సాహం నింపింది. ఎర్రకోట నుంచి తొలిసారి ప్రతిధ్వనించిన ఈ జాతీయ గేయం మన ఘన వారసత్వాన్ని గౌరవించే సందర్భంగానే కాకుండా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని తలపిస్తూ 140 కోట్ల మంది పౌరులలో ఉత్తేజం ఉప్పొంగే క్షణంగా నిలిచింది. దేశంలో 19వ శతాబ్దం చివరన, 20వ శతాబ్దారంభంలో భారత అస్తిత్వాన్ని, జాతీయవాదాన్ని రగుల్కొల్పిన గేయంగా 'వందేమాతరం' ఆవిర్భవించింది. ఇవాళ యువశక్తి నిర్ణయాత్మక సారథ్యాన నేటి 21వ శతాబ్దపు భారత్ తన మహా సంకల్ప సాకారం దిశగా దూసుకెళ్తోంది. కాబట్టే, 'వికసిత భారత్@2047' వైపు ఈ ప్రస్థానంలో ఎర్రకోట వద్ద నిర్వహించిన ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవానికి '150 ఏళ్ల వందేమాతరం', 'యువశక్తి' కీలక ఇతివృత్తాలుగా నిలిచాయి.

ఒక సందర్భాన్ని యువతకు అంకితమివ్వడమంటే 'నవ భారతావని' ప్రగతి సంబంధిత కొత్త అధ్యాయానికి నాంది పలకడమే. అందుకే- " 'వికసిత భారత్' స్వప్న సాకారానికి యువతరం సిద్ధంగా ఉంది" అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట నుంచి విస్పష్ట సందేశమిచ్చారు.

## వికసిత భారత్ ప్రగతి రథసారథులుగా యువశక్తి

నేటి మన యువతరం ఆశలు-ఆకాంక్షలు ఆకాశమే హద్దుగా ఉంటున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభాగల దేశంగా, అంతర్జాతీయ ప్రగతికి భారత్ చోదక శక్తిగా మారింది. తదనుగుణంగా దేశ యువతరం ఇప్పుడు ఉద్యోగార్థులుగా మిగిలిపోకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదుగుతున్నారు. కాబట్టే, మన దేశం ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద అంకురావరణ వ్యవస్థగా అవతరించింది. వాస్తవికార్థంలో వికసిత భారత్ రూపకల్పనలో యువత సారథ్య బాధ్యతలు స్వీకరించిందన్న మాట! గడచిన పుష్కర కాలంలో విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపన, రంగాల్లో కేంద్ర ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలను కల్పించింది. ఈ మేరకు ఉపాధి (రోజ్‌గార్ మేళాలు) సమ్మేళనాల నిర్వహణ ద్వారా యువతకు 12 లక్షలకు పైగా నియామక పత్రాలు అందజేసింది. మరోవైపు 'వికసిత భారత్' లక్ష్యసిద్ధిలో భాగంగా సెమీకండక్టర్ తయారీ, కృత్రిమ మేధ (ఏఐ), ఆవిష్కరణల వంటి విభిన్న రంగాలకు అధిక ప్రాధాన్యమిచ్చింది. అదే సమయంలో డిజిటల్ సాంకేతికత వినియోగం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలనలో అంతర్భాగమైంది. ఇందులో విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఈ సారి స్వాతంత్ర్య వేడుకలు యువత సామర్థ్యాన్ని గుర్తించడంతోపాటు వారిని గౌరవించే ప్రత్యేక సందర్భంగానూ నిలిచాయి. ప్రపంచంలో అత్యంత యువ జనాభాగల దేశంగా ఘనమైన ఆకాంక్షలతో భారత్ దూసుకెళ్తోంది. తదనుగుణంగా గత 12 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా వారి కలలకు రెక్కలు తొడిగింది. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఎర్రకోట వద్ద యువతకు తొలిసారి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ మేరకు భౌతిక, రసాయన, గణిత, జీవ శాస్త్రాల సంబంధిత అంతర్జాతీయ ఒలింపియాడ్-2026లో పతకాలు సాధించిన 19 మంది విద్యార్థుల విజయాలు విజ్ఞానశాస్త్ర రంగంలో యువశక్తి ప్రతిభా సామర్థ్యాలకు ప్రతీకగా నిలిచాయి. ఎర్రకోట ప్రాకారాలపై ప్రత్యేక గౌరవ స్థానంతో వీరందరినీ ప్రభుత్వం సముచితంగా సత్కరించింది. దేశ అత్యున్నత నాయకత్వం యువతపై చూపిన ఈ ప్రత్యేక గౌరవం దేశాన్ని వికసిత భారత్‌గా తీర్చిదిద్దే విశిష్ట కృషికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో యువ ఆవిష్కర్తలు, ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకంలో భాగంగా శిక్షణ పొందిన అత్యుత్తమ అభ్యర్థులు, ఆదర్శ అంకుర సంస్థలు, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజనలో భాగంగా శిక్షణతో విశేష విజయాలు సాధించిన యువత, 'మై భారత్' పరిధిలోని అత్యుత్తమ స్వచ్ఛంద కార్యకర్తలు సహా "నమస్తే, పీఎం-ఏజేఏవై, సీడ్" వంటి వివిధ పథకాల లబ్ధిదారులు కూడా పాల్గొన్నారు. యువతరంతో పాటు సమాజంలోని ఇతర వర్గాల ఆకాంక్షలను 'నవ భారత్' నెరవేరుస్తున్న తీరుకు ఇది తిరుగులేని నిదర్శనం.





## వందేమాతరం... ఘన వారసత్వం నుంచి వికసిత భారత్ వైపు ప్రస్థానం

ఎర్రకోట ప్రాంగణం 'వందేమాతరం' ఆలాపనకు వేదికగా మాత్రమే మిగిలిపోలేదు.. అక్కడి వాతావరణం అద్భుతంగా దర్శనమిచ్చింది. పుష్పాలంకరణ మొదలు కోట ముందున్న 'జ్ఞానపథ్' వద్ద స్వచ్ఛంద కార్యకర్తలు 'వందేమాతరం' ఆకృతిలో నిలబడటం దాకా ప్రతి దృశ్యమూ ఎంతగానో ఆకట్టుకుంది. మరోవైపు 'వందేమాతరం' 150 ఏళ్ల వేడుకలను సూచించే ప్రత్యేక బ్యానర్‌తో భారత వైమానిక దళంలోని 'ఎంఐ-17' హెలికాప్టర్ ఆకాశంలో విహరిస్తూ, ప్రజలపై పూలవాన కురిపించింది. ఇది వందేమాతర గేయం 150వ వార్షికోత్సవం గురించి మాత్రమే కాదు.. 'నవ భారతావని'పైనా విస్పష్ట సందేశాన్నిచ్చింది. భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రతీకగా నిలిచిన రీతిలోనే ఇవాళ వికసిత భారత్ సంకల్ప సాకారం వైపు ప్రయాణంలో ముందంజకు తగిన కొత్త ఆలోచనలకు, నవ్యోత్సాహానికి ఈ గేయం స్ఫూర్తినిస్తోంది. పందొమ్మిదో శతాబ్దం చివరన మేధా-సాహిత్య నేపథ్యంలో పుట్టుకొచ్చిన 'వందేమాతరం', ఆ సాహిత్య మూలాలను అధిగమిస్తూ వలసవాదంపై పోరుకు, సమష్టి ఆకాంక్షలకు శక్తిమంతమైన చిహ్నంగా మారింది. ఆ గేయ రచయిత బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ దార్శనికత ప్రాముఖ్యాన్ని ఈ కార్యక్రమం పునరుద్ఘాటించింది. అంతేకాకుండా ఆధునిక భారతంలో జాతీయవాదం, ఐక్యత, సాంస్కృతిక ఆత్మావగాహన చుట్టూ సాగే చర్చలకు రూపమివ్వడంలో ఈ గీతం పోషించిన పాత్రపై ఆలోచనలను రేకెత్తించింది.

తదనుగుణంగానే ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా- ప్రధానమంత్రి మోదీ అనేక సాహసోపేత ప్రకటనలు చేశారు. దేశం భవిష్యత్ పథంలో పాదం మోపడమే కాకుండా భారీ స్థాయిలో దూసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని అవన్నీ ప్రస్ఫుటం చేస్తున్నాయి. ఎర్రకోట నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరుసగా 13వ సారి చేసిన ప్రసంగం దేశం విశ్వాసాన్ని ఘనంగా చాటింది. ఆ కోట పైనుంచి చేసిన ప్రతి ప్రకటన ఆచరణలోకి వచ్చిందనే వాస్తవంపై ఈ విశ్వాసం ఆధారపడి ఉంది.

## సర్వతోముఖాభివృద్ధి - శాశ్వత పరిష్కారాలు

పరిష్కారం అసాధ్యమని భావించి, విధి లిఖితం సాకుతో దశాబ్దాలుగా గాలికొదిలేసిన అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించడమే ఈ పుష్కర కాలపు ప్రగతి ప్రస్థానంలో అత్యంత కీలకాంశం. దృఢ నిశ్చయం, సంకల్ప బలం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకతలు.. వీటికి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రం "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ (అందరి సహకారం, అందరి విశ్వాసం, అందరి కృషి, అందరి ప్రగతి)" ఒక పునాదిగా నిలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, ఇంటింటికీ మరుగుదొడ్డి, ఉజ్వల యోజన ద్వారా కాలుష్య రహిత ఇంధన లభ్యత, కొళాయి ద్వారా నీటి సరఫరా (నల్ సే జల్) పథకం, కార్మికులకు సామాజిక భద్రత వలయం లేదా 60 కోట్ల మందికి పైగా ప్రజలకు ₹5 లక్షల దాకా ఉచిత వైద్య సదుపాయం కల్పించే ఆయుష్మాన్ భారత్... ఇలా తాను సాధిస్తున్న నిరంతర విజయాలతో భారత్ వరుసగా సరికొత్త విజయగాథలను లిఖిస్తోంది.

దేశానికి ఆహార భద్రత కల్పించే అన్నదాత 'వికసిత భారత్' సాకారంలో



కీలక పాత్ర పోషిస్తున్నాడు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి', 'ప్రధానమంత్రి పంటల బీమా పథకం', 'ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన' వంటి అనేక పథకాలు సహా పంటకు కనీస మద్దతు ధర పెంపు వంటి చర్యలు రైతు సంక్షేమం, సాధికారతకు బలమైన పునాది వేశాయి.

వికసిత భారత్ రూపకల్పనలో 'నారీశక్తి' పాత్ర అత్యంత కీలకం.. కాబట్టే, 'మహిళల సారథ్యంలో ప్రగతి' ఓ కొత్త విధానంగా రూపొందింది. 'సుకన్య సమృద్ధి యోజన', 'బేటీ బచావో–బేటీ పఢావో' వంటి కార్యక్రమాలు, 26 వారాల ప్రసూతి సెలవు, ఉపాధి–స్వయం ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు తదితరాల ద్వారా మహిళలు దేశ ప్రగతిలో క్రియాశీల భాగస్వాములుగా మారుతున్నారు. ఇక లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పన ఇప్పుడు వాస్తవ రూపుదాల్చింది. వీలైనంత త్వరగా దీన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడంపై నిబద్ధతను ఎర్రకోట వేదికగా ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. జాతీయ రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, జలమార్గాల విస్తరణలో దేశం ఎనలేని ప్రగతి సాధించింది. స్వదేశీ సాంకేతికత, వేగం, సౌకర్యాల అద్భుత కలయికగా 'వందే భారత్ ఎక్స్‌ప్రెస్' రైలు ప్రయాణాన్ని సుగమం చేసింది. బహుళ రవాణా సాధనాల అనుసంధాన లక్ష్యాన్ని 'పీఎం గతి శక్తి' పథకం సాకారం చేసింది. మారుమూల గ్రామాలకూ ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం ద్వారా సాంకేతిక ఆధారిత మార్పుల నవ శకానికి 'డిజిటల్ ఇండియా' నాంది పలికింది. ఇక డిజిటల్ చెల్లింపుల రంగంలో భారత్‌ను 'యూపీఐ' ప్రపంచ అగ్రగామిగా నిలిపింది.

## 'సప్తధార'తో వికసిత భారతావనికి నవశక్తి

సంస్కరణల పథంలో గత 12 ఏళ్లుగా భారత్ వేగాన్ని పుంజుకుంది. అయితే, 'వికసిత భారతావని' లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతర–నవ్య సంస్కరణలతో ఈ కృషిని మరింత ఉన్నత స్థాయికి చేర్చాల్సి ఉంటుంది. ప్రభుత్వం లేదా సమాజం, పరిశ్రమలు లేదా ఉత్పత్తిదారులు, రైతులు లేదా సామాన్య పౌరులు... ఎవరైనా సరే– తమ సంప్రదాయ వ్యవస్థలలో, ఆలోచనా విధానాలలో మార్పు తేవాలి. ఈ స్ఫూర్తితోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా 'సప్తధార' పేరిట (7 రకాల శక్తి వాహకాలు) దేశ యువతరానికి మేల్కొలుపు పలికారు.

**మొదటి శక్తి - తయారీ రంగ సామర్థ్యం.**
**రెండో శక్తి - వ్యవసాయం, ఆహారోత్పత్తి.**
**మూడో శక్తి - సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు.**
**నాలుగో శక్తి - గతి శక్తి (అనుసంధానం, మౌలిక సదుపాయాలు).**
**ఐదో శక్తి - రక్షణ రంగ సామర్థ్యం.**
**ఆరో శక్తి - కాలుష్య రహిత ఆర్థిక వ్యవస్థ, నీలి ఆర్థిక వ్యవస్థ.**
**ఏడో శక్తి - 'సాఫ్ట్ పవర్' (భారతీయ సాంస్కృతిక-వ్యక్తిత్వ వికాస సామర్థ్యం).**

ఈ 'సప్తధార' ద్వారా గడచిన 5–7 దశాబ్దాలుగా పూర్తికాని పనులను 5–7 ఏళ్లలో పూర్తి చేయాలని భారత్ సంకల్పించింది. ప్రస్తుత 80వ స్వాతంత్ర్య దినోత్సవంతోపాటు ఎర్రకోట నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 13వ ప్రసంగం కూడా వికసిత భారత్ దిశగా 12 ఏళ్ల పురోగమనాన్ని ప్రతిబింబించింది. ఈ పరిణామాత్మక మార్పులకు సాక్ష్యమిస్తున్న ప్రస్తుత కాలం ఒక స్వర్ణ చరిత్రను లిఖించబోతోంది.

**వికసిత భారత్' దిశగా పురోగమిస్తున్న దేశానికి కొత్త దిశను నిర్దేశించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలోని సారాంశాన్ని ఇప్పుడు 13 వరుస అధ్యాయాల్లో మనం తెలుసుకుందాం...**

## వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

# 80వ స్వాతంత్ర్య దినోత్సవం

***స్వాతంత్ర్యం వచ్చాక ఎర్రకోటపై వందేమాతరం ప్రతిధ్వనించడం ఇదే తొలిసారి. దేశమాతను కీర్తించే ఈ గేయం 150 ఏళ్ల చారిత్రక సందర్భాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఇక్కడ జోడించారు...***

- ఈ రోజు మనం 80వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. ఈ సందర్భంగా వందేమాతరం నాదంతో ప్రతి హృదయం ప్రతిధ్వనిస్తోంది.
- ఈ రోజు దేశం "ఇంటింటా త్రివర్ణం.. ప్రతి హృదయం త్రివర్ణం" అంటూ కొత్త సంకల్పాలతో, నవశక్తితో ఉత్సాహంగా ముందడుగు వేస్తోంది.
- ఈ రోజు దేశమంతా మన స్వాతంత్ర్యం కోసం ప్రాణార్పణ చేసిన భరతమాత మహనీయ పుత్రులు, పుత్రికలను దేశ ప్రజలు భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటున్నారు.
- స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారి ఆగస్టు 15న ఎర్రకోట నుంచి వందేమాతరం ప్రతిధ్వనిస్తోంది. మనమంతా నేడు వందేమాతరం 150 ఏళ్ల వేడుకను నిర్వహించుకుంటున్న వేళ ఇంతకన్నా అద్భుత సందర్భం ఇంకేముంటుంది?
- దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవలి వరదలతో, కొండచరియలు విరిగిపడిన సంఘటనల్లో అనేక కుటుంబాలు ప్రభావితమయ్యాయి. వారి కష్టనష్టాలను, వేదనను మేం పూర్తిగా అర్థం చేసుకోగలం.. అనుభూతి చెందగలం. ప్రభావిత కుటుంబాలకు మాతోపాటు యావద్దేశం అండగా నిలుస్తుందని హామీ ఇస్తున్నాను.



"ఈ రోజు మనం మన 80వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. 'వందేమాతరం' నేడు ప్రతి హృదయ స్పందనలోనూ ప్రతిధ్వనిస్తోంది. ఇంటింటా త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోంది, ప్రతి హృదయంలో కదలాడుతోంది. దేశం సరికొత్త సంకల్పాలతో, నవ్యోత్సాహంతో, పట్టుదలతో ముందడుగు వేస్తోంది."

*(స్వాతంత్ర్య దినోత్సవం-2026 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*

*స్వాతంత్ర్య దినోత్సవం 2026 నాటి చిత్రం*

సంకల్పం

# వికసిత భారత్@2047

***భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి చేసుకోనున్న తరుణంలో వికసిత భారత్ సాకార సంకల్పాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 140 కోట్ల మంది పౌరుల కఠోర కృషితో అనుసంధానించారు...***

- ఏ దేశమైనా తన కలలు, సంకల్పాలు, సామర్థ్యాల దన్నుతో ముందడుగు వేస్తేనే సమున్నతంగా నిలుస్తూ తన లక్ష్యాలను సాధిస్తుంది.
- మనం ఇకపై చిన్న కలలతో సరిపెట్టుకోలేం. గొప్ప కలలు మన ఆలోచన పరిధిని విస్తృతం చేస్తూ మన దృక్కోణాల పరిధులను కూడా విస్తరింపజేస్తాయి. మన సంకల్పం దృఢంగా ఉంటే, కష్టాల మధ్య లేదా విపత్తుల వేళ కూడా పరిష్కార మార్గాన్వేషణ సామర్థ్యం సహజంగానే ఉద్భవిస్తుంది.
- మన సంకల్పాలు కూడా ఉన్నతమైనవిగా ఉండాలి.. ఎందుకంటే– మన కలలు, సంకల్పాలు ఉన్నతంగా ఉంటేనే మన సామర్థ్యాల స్థాయి కూడా పెరుగుతుంది. తద్వారా మాత్రమే మన కలలను సాకారం చేసుకోగలం.
- దేశం అనేక కలలతో స్వాతంత్ర్యం సాధించిందిగానీ, మనం ఆశించిన వేగాన్ని అందుకోలేకపోయాం. అవసరమైన ప్రగతిని సాధించలేకపోయాం. “అంతా మంచే జరుగుతుంది, పరిస్థితులు తప్పక మారుతాయి, అయ్యేదేదో కాకమానదు” అనే ధోరణిలోనే ఉండిపోయాం. కాబట్టే 2014 నాటికి ప్రపంచం మన దేశాన్ని ‘దుర్బల పంచకం’ (ఆర్థికంగా ఐదు బలహీన దేశాల) జాబితాలో చేర్చింది.
- మనం 2047లో స్వాతంత్ర్య శతాబ్ది వేడుకలు నిర్వహించుకునే నాటికి 140 కోట్ల మంది పౌరుల కృషి, కఠోర శ్రమతో మనం ‘వికసిత భారత్’ను సాకారం చేసుకోగలం.
- గడచిన 12 ఏళ్లలో సమాజంలోని అన్ని వర్గాల్లోని కోట్లాది పౌరులు దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే దృఢ నిశ్చయంతో, అంకితభావంతో శక్తివంచన లేకుండా కృషి చేశారు. అందువల్లనే ఇంత తక్కువ వ్యవధిలో 25 కోట్ల మంది పౌరులు పేదరిక విముక్తులయ్యారు.
- ఒకప్పుడు మనం ‘దుర్బల పంచకం’ జాబితాలో ఉన్నాం. కానీ, గడచిన 12 ఏళ్లలోనే మన దేశం శరవేగంగా పురోగమించే ఓ ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది.

**“మనమిప్పుడు ఓ ‘కొత్త సంప్రదాయం’ సృష్టించాం...ఉగ్రవాదులకు, వారికి ఆశ్రయమిచ్చే, వారిని పోషించే లేదా వారికి అండదండలు అందించే వారి మధ్య ఇకపై మేం ఎటువంటి తేడా చూపబోం.”**

*(స్వాతంత్ర్య దినోత్సవం–2025 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*



స్వాతంత్ర్య దినోత్సవం–2025 నాటి చిత్రం

### సార్వజనీన ప్రగతికి 12 సంవత్సరాలు

# వేగం, విస్తృతికి సరికొత్త నిర్వచనం

*గడచిన 12 ఏళ్లలో తయారీ రంగం, డిజిటల్ వృద్ధి, సామాన్యులకు సౌకర్యాల కల్పనలో పురోగతి గణాంకాలను ప్రధాని నరేంద్ర మోదీ వివరించారు. 'నవ భారత్' వేగం-ప్రగతికి పునాదులివే...*

- గడచిన 12 ఏళ్లలో రక్షణ రంగ ఉత్పాదన దాదాపు నాలుగు రెట్లు పెరిగింది.
- ఖాదీ-గ్రామీణ పరిశ్రమల రంగంలో ఉత్పాదన 5 రెట్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు పెరిగాయి.
- ఆధునిక రైల్వే కోచ్‌ల ఉత్పత్తి 21 రెట్లు, మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 35 రెట్లు పెరిగాయి.
- ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు, పేటెంట్ల సంఖ్య నాలుగు రెట్లు, డిజిటల్ లావాదేవీలు 100 రెట్లు పెరిగాయి.
- గతంతో పోలిస్తే ఏటా సగటున 15 రెట్ల వేగంతో కొళాయి నీటి కనెక్షన్లు ఇచ్చాం.
- ఏటా సగటున 6 రెట్లు వేగంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. పేదల కోసం మరుగుదొడ్ల నిర్మాణం వార్షిక రేటును మించి నాలుగు రెట్లు వేగంగా సాగింది. పేదలకు ఇళ్లు సమకూర్చే వేగం ఏటా మూడు రెట్లు పెరిగింది.
- వేలకొద్దీ నిబంధనల భారం తొలగిపోయింది.. కాలం చెల్లిన వందలాది చట్టాలు రద్దయ్యాయి.
- గత శతాబ్దపు చట్టాలతో 21వ శతాబ్దపు ప్రస్థానాన్ని ఎంత మాత్రం కొనసాగించలేం.
- ఆధునిక మౌలిక సదుపాయాల దిశగా మెట్రో నెట్‌వర్క్ లను విస్తరించాం. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేశాం.
- పనుల్లో వేగం, విస్తృతి... ఈ వేగం, విస్తరణ, విజయాలను స్వాతంత్ర్యం తర్వాత గడచిన దశాబ్దంలోనే దేశం తొలిసారి చూసింది.



**"'దేశమే ప్రథమం' అన్నది మన ఏకైక సంకల్పం... జాతీయ ప్రయోజనాలే మనకు అత్యంత కీలకం. భారతావనిని గొప్పగా తీర్చిదిద్దాలనే వాస్తవిక దృఢ సంకల్పంతోనే మన ప్రతి అడుగు ముందుకు పడుతుంది."**

*(స్వాతంత్ర్య దినోత్సవం-2024 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*

*స్వాతంత్ర్య దినోత్సవం-2024 నాటి చిత్రం*

## స్వయంసమృద్ధ భారత్: సెమీకండక్టర్లు

# కీలక ఖనిజాలు

*స్వయంసమృద్ధిని ఒక దృఢ సంకల్పంగా ప్రకటిస్తూ- సెమీకండక్టర్లు, కీలక ఖనిజాల రంగాలలో భారతదేశానికి గల సరికొత్త శక్తిసామర్థ్యాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్ఫుటం చేశారు...*

- ప్రపంచంలో మనకు ఎంతో చౌకగా, త్వరగా లభించే వస్తువులు ఎన్నో ఉండవచ్చు.. కానీ వాటిపై ఆధారపడితే స్వీయ శక్తిసామర్థ్యాలు నిర్వీర్యమవుతాయి. అసలు మన సామర్థ్యమేమిటో మనకే తెలియదు. అందువల్ల, మనమంతా స్వీయ సామర్థ్యాన్ని బలోపేతం చేసుకుంటూ మన ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి.
- స్వయంసమృద్ధ భారత్ దిశగా మనం దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తున్నాం. "మేక్ ఇన్ ఇండియా, స్వదేశీ, స్థానికం కోసం నినాదం" వంటి కార్యక్రమాలతో దేశపౌరుల హృదయాలు మమేకమవుతున్నాయి.
- ఎలక్ట్రానిక్ వస్తువులు, వైద్య పరికరాలు, రవాణా వ్యవస్థలు.. ఎందులోనైనా చిప్ వినియోగం అనివార్యం.
- ఈ దశాబ్దంలోనే 5 కొత్త అణు రియాక్టర్లను ప్రారంభించాలని లక్ష్యనిర్దేశం చేసుకున్నాం. ఈ ఏడాదిలోనే భారత్ 'ఫాస్ట్ బ్రీడర్' అణు సాంకేతికత నైపుణ్యాన్ని సముపార్జించింది.
- నేటి డిజిటల్ ప్రపంచంలో చిప్ ప్రాధాన్యం ఎంతటిదో మనకు తెలుసు.. అవి లేకపోతే వ్యవస్థలన్నీ స్తంభించే దశకు ప్రపంచం చేరుకుంది. అయితే, స్వాతంత్ర్యం తర్వాత, ఈ విషయంలో మనం కీలక ప్రణాళికలేవీ రూపొందించలేకపోయాం.
- ఏడెనిమిదేళ్లలో మరో 5, 7 లేదా 8 సెమీకండక్టర్ ప్లాంట్లు ఉత్పాదన ప్రారంభించే అవకాశం ఉంది. తద్వారా వికసిత భారత్ వైపు మన ప్రస్థానానికి స్వయంసమృద్ధ భారత్ మార్గం సుగమం చేస్తోంది.
- మనమిప్పుడు జాతీయ కీలక ఖనిజాల మిషన్‌కు శ్రీకారం చుట్టాం. ఈ మేరకు బడ్జెట్లో కీలక ఖనిజాల కారిడార్ ను ప్రకటించాం. వివిధ దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. దీంతో ఈ రంగానికి సంబంధించి అనేక దేశాల్లో నేడు భారత్ పై నమ్మకం ఇనుమడిస్తోంది.

"బానిస మనస్తత్వాన్ని వీడి 'పంచ ప్రాణ్' (5 ప్రతిజ్ఞల)కు అంకితమైన మన దేశం నేడు ఇనుమడించిన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తోంది. ఈ నవ సంకల్పాల సాకారానికి హృదయపూర్వకంగా కృషి చేస్తోంది"

*(స్వాతంత్ర్య దినోత్సవం-2023 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*



స్వాతంత్ర్య దినోత్సవం-2023 నాటి చిత్రం

# ఇంధన భద్రత: అణుశక్తి నుంచి సౌర విప్లవం దిశగా

*ఇంధన భద్రత తక్షణావసరమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. అణు, సౌర, గ్యాస్, హైడ్రోజన్ ఇంధన రంగాల్లో భారత్ సాధించిన విజయాలను, భవిష్యత్ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు...*

- దేశం భవిష్యత్ సాంకేతికతల వైపు పయనిస్తున్న కొద్దీ ఇంధన ప్రాధాన్యం పెరుగుతూనే ఉంటుంది. ఇంధనం లేని కొత్త ప్రపంచాన్ని నడపడం ఇప్పుడు అసాధ్యం.
- చిప్స్, ఏఐ లేదా డేటా సెంటర్లు ఏవైనా సరే... మనకు భారీ పరిమాణంలో విద్యుత్తు అవసరమవుతుంది. ఈ దిశగా మేమిప్పటికే అనేక కీలక చర్యలు తీసుకున్నాం.
- పార్లమెంటులో 'శాంతి' చట్టానికి ఆమోదం ద్వారా 2047కల్లా 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యం సాధించే దిశగా మార్గం సుగమం చేశాం.
- ఈ దశాబ్దంలోనే 5 కొత్త అణు రియాక్టర్లను ప్రారంభించాలని లక్ష్యనిర్దేశం చేసుకున్నాం. ఈ ఏడాదిలోనే భారత్ 'ఫాస్ట్ బ్రీడర్' అణు సాంకేతికత నైపుణ్యాన్ని సముపార్జించింది.
- తీరప్రాంతంలో లోగడ అనుమతి లేని ప్రాంతాలను ఇప్పుడు అనుమతి గల ప్రాంతాలుగా మార్చాం. అలాగే, పనులను వేగిరపరచేందుకు 'సముద్ర మంథన్' కార్యక్రమం కింద ₹85,000 కోట్లు కేటాయించాలని నిర్ణయించాం.
- దేశంలో 2014కు ముందు కేవలం 70 నగరాల్లో మాత్రమే పైపుల ద్వారా గ్యాస్ సరఫరా మౌలిక సదుపాయాలు ఉండేవి. ఇప్పుడు మేం ఆ సౌకర్యాన్ని 700 నగరాలకు విస్తరించాం.
- అలాగే, 2014కు ముందు పైపుల ద్వారా గ్యాస్ సరఫరా 20 నుంచి 22 లక్షల కుటుంబాలకు మాత్రమే పరిమితం. కానీ, నేడు దాదాపు 1.75 కోట్ల కుటుంబాలకు ఈ సౌకర్యం కల్పించేందుకు పనులు వేగంగా సాగుతున్నాయి.
- దేశంలో పన్నెండేళ్ల కిందట సౌరశక్తి సామర్థ్యం కేవలం 2 గిగావాట్లు మాత్రమే... మేం దాన్ని 160 గిగావాట్లకు పెంచాం.
- పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజలీ యోజన' ఇప్పుడు 50 లక్షల ఇళ్లకు చేరింది.. ప్రతి కుటుంబానికీ ₹80,000 ఆర్థిక సహాయం లభిస్తున్నందు వల్ల, ఇప్పుడు వేలాది కుటుంబాలకు విద్యుత్తు పూర్తి ఉచితంగా లభిస్తోంది. పైగా అదనపు విద్యుత్తు విక్రయం ద్వారా ఆదాయం కూడా పొందుతున్నారు.
- రైల్వే విద్యుదీకరణ 90 ఏళ్లలో కేవలం 30 శాతానికి మాత్రమే పరిమితం. కానీ, మేం కేవలం 10 సంవత్సరాల్లో 70 శాతానికి చేర్చాం.. నిజమైన పనితీరుకు ఈ వేగమే నిదర్శనం.
- దేశం తన తొలి హైడ్రోజన్ ఇంధన రైలును ప్రారంభించింది.. ఇది ఈ తరహా రైళ్లలో అత్యంత పొడవైనదే కాకుండా మరింత శక్తివంతమైనది కూడా. తద్వారా హైడ్రోజన్ రైళ్ల రంగంలో భారత్ అంతర్జాతీయంగా తనదైన ముద్ర వేసింది.

**"ఈ ప్రగతి ప్రయాణాన్ని మనమెంతటి దృఢ సంకల్పంతో ప్రారంభించామో గమనిస్తున్న ప్రపంచం నేడు భారత్ వైపు ఎంతో ఆశగా చూస్తోంది. ఈ సంకల్పాలను సాకారం చేయగల సామర్థ్యం ఎక్కడున్నదో ఇప్పుడు గుర్తిస్తోంది."**

*(స్వాతంత్ర్య దినోత్సవం–2022 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*



స్వాతంత్ర్య దినోత్సవం–2022 నాటి చిత్రం

# పౌర దేవో భవ:
# ప్రపంచ సంక్షోభాల నడుమ సమర్థ భారత్

*కోవిడ్-19 నుంచి పశ్చిమాసియా సంక్షోభం దాకా 12 ఏళ్లుగా నిశిత దృష్టితో అమలు చేసిన ప్రణాళికలతో భారత్ సమర్థంగా.. స్వావలంబన సాధించిన తీరును ప్రధాని నరేంద్ర మోదీ వివరించారు...*

- కోవిడ్–19 వంటి మహమ్మారి యావత్ ప్రపంచాన్ని అనిశ్చితిలోకి నెట్టి, వ్యవస్థలన్నింటినీ చిందరవందర చేసింది. అయితే, మనం ఆ సంక్షోభం నుంచి గట్టెక్కుతున్న వేళ యుద్ధ భయానక వార్తలు పత్రికల్లో పతాక శీర్షికలయ్యాయి.
- ఉక్రెయిన్ లేదా పశ్చిమాసియా... ఎటు చూసినా ఉద్రిక్తతే. భవిష్యత్తును అంచనా వేయగలమని బీరాలు పలికిన వారు చెప్పిన జోస్యమేమిటో ఎవరికి తెలుసు? దేశాన్ని భయపెట్టడంలో, ప్రజలను ఆందోళనలోకి నెట్టడంలోనే కొందరు సంతృప్తి పడుతుంటారు. టీకాలు దొరకబోవని, పెట్రోల్–డీజిల్, ఎరువుల కొరత తప్పదని అలాంటివారు రకరకాల వదంతులు అల్లారు.
- గత 10–12 ఏళ్లలో నిశిత దృష్టితో రూపొందించిన ప్రణాళికలు సత్ఫలితాలివ్వడం దేశం ప్రత్యక్షంగా చూస్తోంది. దేశంలో నేడు గ్యాస్, పెట్రోల్, యూరియా తదితరాలకు ఎలాంటి కొరతా లేదు.
- ఎంతో భారీ సంక్షోభం తలెత్తినప్పటికీ, 'పౌర దేవో భవ' మంత్రం ఆధారంగా భారత్ నిరంతరం ముందడుగు వేస్తూనే ఉంది.
- ఆయా సంక్షోభాలు మననూ చుట్టుముట్టాయి... అంతర్జాతీయ మార్కెట్లో బస్తా యూరియా ధర రూ.3,000కు చేరింది. కానీ, మన రైతులకు కేవలం రూ.300కే మేం అందిస్తున్నాం.
- డీఏపీ' ఎరువు అంతర్జాతీయ మార్కెట్ ధర రూ.5,000కు చేరినా, మేం దాన్ని రూ.1,350కే సరఫరా చేస్తున్నాం.
- పెట్రోల్, డీజిల్, ఎరువులు, మందులు, చిప్స్... చివరకు భూభాగాన్ని కూడా ఆయుధంగా మార్చుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారు.
- స్వయంసమృద్ధి మంత్రంతో గత దశాబ్దంగా మనం సరైన దిశలో పయనించి ఉండకపోతే ఎటువంటి సవాళ్లు ఎదురయ్యేవో, వాటిని ఎలా ఎదుర్కొనేవారమో ఎవరైనా ఒకసారి ఊహించవచ్చు.
- ఒకప్పుడు నేను స్వయంసమృద్ధి గురించి మాట్లాడితే- ఏసీ గదుల్లో కూర్చున్న కొందరు 'ప్రపంచీకరణ పరిస్థితి ఏమిటి?' అని ప్రశ్నించేవారు.
- కానీ, గత దశాబ్దంగా ప్రపంచం ఒక వాస్తవాన్ని గమనిస్తోంది: ప్రపంచీకరణపై చర్చ దాదాపు ఆగినట్లు కనిపిస్తోంది.. ఒకనాటి ప్రపంచీకరణ అనుకూల స్వరాలు ఇప్పుడు వినిపించడం లేదు.

**"మనం ఎవరికీ తీసిపోకూడదు... ఇది అసంఖ్యాక దేశ ప్రజల సంకల్పం. అయితే, అత్యంత కఠోర కృషి, అసాధారణ ధైర్యసాహసాలు తోడైతేనే ఆ సంకల్పం పరిపూర్ణంగా సాకారం కాగలదు"**

*(స్వాతంత్ర్య దినోత్సవం–2021 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*



స్వాతంత్ర్య దినోత్సవం–2021 నాటి చిత్రం

80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు
ముఖపత్ర కథనం

# సరికొత్త 'సప్తధార'కు నాంది
# ఉప్పొంగుతున్న నవోత్సాహం

*ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ శక్తిమంతమైన 'సప్తధార' భావనను దేశం ముందు ఆవిష్కరించారు. మరో 5-7 ఏళ్లలో వికసిత భారత్ లక్ష్యాలను నెరవేర్చేందుకు ఈ సప్తధారలు దేశానికి తగిన బలాన్నిస్తాయి...*

- ప్రస్తుత శతాబ్దంలో నాలుగో వంతు పూర్తయిన నేపథ్యంలో తదుపరి 4వ వంతు మనకెంతో కీలకం. మన ప్రయాణ వేగం తగ్గకూడదు.. మన గమ్యమేమిటో తెలుసు.. దాన్ని మనం సాధించి తీరాలి.
- మనం పని సంస్కృతిని మార్చుకోవాలి.. ఆలోచన విధానాన్ని మార్చుకోవాలి.. పని వేగాన్ని కూడా పెంచుకోవాలి.
- గడచిన 5-7 దశాబ్దాల్లో పూర్తికాని పనులన్నిటినీ మనం రాబోయే 5-7 ఏళ్లలోనే ముగించాలి.
- సంస్కరణంటే- బలవంతపు బ్రాహ్మణార్థం లేదా ప్రచార నినాదం కాదు.. అది మన దృఢ సంకల్పం. మనమిప్పుడు 'సంస్కరణల పథం'లో వేగంగా పయనిస్తున్నాం.
- భారత్ సామర్థ్యం 'సప్త సింధు' (7 నదుల సంగమం)గా ప్రాచుర్యం పొందిన కాలాన్ని నేను జ్ఞప్తికి తెచ్చుకుంటున్నాను. దేశాన్ని వికసిత భారత్‌గా తీర్చిదిద్దాలంటే మనకీ 'సప్తధార' అవసరం.
- సప్తధార'లోని 7 శక్తులు కేవలం ఏదో ఒక రంగానికి పరిమితం కావు.... సమగ్ర దృక్పథంతో దేశం నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించే దిశగా మనం అవిరళ కృషి చేయాలి.
- దేశమంటే ప్రభుత్వం మాత్రమే కాదు... ప్రతి పౌరుడి ఉనికితోనే దేశ స్వరూపం ఏర్పడుతుంది. రాబోయే దశాబ్దంలో 'ఫార్చ్యూన్ 500' కంపెనీల జాబితాలో కనీసం 50 భారత్ నుంచే ఎందుకు ఎంపిక కాకూడదు?
- ప్రపంచంలోని 5 అగ్రశ్రేణి బ్యాంకులలో మన బ్యాంకు కనీసం ఒక్కటైనా ఉండాలి. అలాగే ప్రపంచంలోని 5 అగ్రశ్రేణి ఔషధ కంపెనీల జాబితాలో ఒకటిరెండు భారత కంపెనీల పేర్లు ప్రముఖంగా వినిపించాలి.
- న్యాయ సేవా సంస్థలు, రేటింగ్ ఏజెన్సీలు, కన్సల్టింగ్, అకౌంటింగ్ సంస్థలు, సాంకేతిక కంపెనీలు తదితరాల్లో భారత్ అంతర్జాతీయంగా సారథ్యం వహించగలగాలి. ఆ మేరకు ప్రపంచాన్ని ఆకర్షించే బ్రాండ్లను మనం సృష్టించాలి.



**"సప్తధార'లోని ఈ 7 శక్తులు కేవలం ఏదో ఒక రంగంలో పురోగమనానికి మాత్రమే ఉద్దేశించినవి కావు. సమగ్ర దృక్పథంతో దేశం కోసం మనం నిర్దేశించుకున్న లక్ష్యాలు, ఆకాంక్షల స్థాయిని అధిగమించే దిశగా మనం కఠోర కృషికి సిద్ధం కావాలి."**

*(స్వాతంత్ర్య దినోత్సవం-2020 సందర్భంగా ఎర్రకోట పైనుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*

*స్వాతంత్ర్య దినోత్సవం-2020 నాటి చిత్రం*

# సప్తధార



## మొదటి ధార

**ఉత్పాదక శక్తి:** వ్యయం, నాణ్యత, పరిమాణంపరంగా మనం అంతర్జాతీయ ప్రమాణాలను అందిపుచ్చుకోవాలి. "నాణ్యత-నాణ్యత-నాణ్యత" అన్నదే మన తారకమంత్రం కావాలి. నిర్దిష్ట, లోపరహిత ఉత్పాదనలో మన ప్రత్యేకతను చాటిచెప్పాలి.

## రెండో ధార

**వ్యవసాయం - ఆహారోత్పత్తి:** పొలం నుంచి ఎగుమతి మార్కెట్ దాకా మన చిరుధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, పూలు-పండ్లు తదితర ఉత్పత్తులన్నీ అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాలి.

## మూడో ధార

**సాంకేతికత - ఆవిష్కరణ:** మన దేశం ఆవిష్కరణల కూడలిగా మారాలి. భవిష్యత్తరం కమ్యూనికేషన్ సాంకేతికతలో భారత్ ముందంజ సహా మేడ్ ఇన్ ఇండియా 6జీ ప్రపంచం నలుమూలలకూ చేరాలి

## నాలుగో ధార

**గతిశక్తి:** దేశంలో నిరంతర, వేగప్రధాన అనుసంధానం... హై-స్పీడ్ రైళ్లు, ఆధునిక రహదారులు, అంతర్గత జలమార్గాలు, విమానాశ్రయాలు, ఓడరేవుల ఆధారిత అభివృద్ధి తదితరాలపై మనం దృష్టి సారించాలి.

## ఐదో ధార

**రక్షణ రంగ శక్తి:** రక్షణ రంగంలో స్వయంసమృద్ధికి ప్రత్యామ్నాయం లేదన్న వాస్తవాన్ని భారత్ సహా ప్రపంచం కూడా నేడు అనుభవపూర్వకంగా తెలుసుకుంది. ఈ మేరకు అత్యాధునిక రక్షణ సాంకేతికత, డ్రోన్లు, కౌంటర్-డ్రోన్లు, హైపర్‌సోనిక్ రక్షణ రంగాల్లో మనం అగ్రస్థానానికి చేరాలి.

## ఆరో ధార

**కాలుష్య రహిత - నీలి ఆర్థిక వ్యవస్థలు:** దేశ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, మత్స్య పరిశ్రమ, తీరప్రాంత పర్యాటకం వగైరాల పాత్ర కీలకం. కాబట్టి, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ నిల్వ, కాలుష్య రహిత రవాణా-తయారీ రంగాలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలి. మనకెంతో పొడవైన తీరప్రాంతం ఉంది కాబట్టి, నీలి ఆర్థిక వ్యవస్థలో వృద్ధికీ అపార అవకాశాలున్నాయి.

## ఏడో ధార

**భారత 'సాఫ్ట్ పవర్' (సాంస్కృతిక-వ్యక్తిత్వ వికాస సామర్థ్యం):** యోగా, ఆయుర్వేదం, 'హీల్ ఇన్ ఇండియా', సినిమాలు, యానిమేషన్, గేమింగ్, వేవ్స్ సమ్మిట్ వంటివి మన అపార సాంస్కృతిక, వ్యక్తిత్వ వికాస సామర్థ్యాన్ని చాటాయి. ముఖ్యంగా ఇవాళ యోగా యావత్ ప్రపంచాన్ని భారత్ తో సంధానించింది.

# అంతర్జాతీయ వాణిజ్యం..
# ఇనుమడిస్తున్న భారత్ విశ్వసనీయత

*భారత్‌లో సుస్థిర ప్రభుత్వం, శక్తియుత ప్రజాస్వామ్యాన్ని ప్రపంచం గుర్తిస్తోంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో 'ఎమ్ఎస్ఎమ్ఈ'లకు, ఎగుమతికి గల అవకాశాలను ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు...*

- ప్రపంచవ్యాప్తంగా భారత్ ప్రతిష్ఠ నేడు గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచ దేశాలన్నిటికీ ఆమోదయోగ్య, గౌరవనీయ దేశంగా భారత్ రూపొందుతోంది.
- మన దేశం 2014 తర్వాత దాదాపు 40 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. ఇది మన 'ఎమ్ఎస్ఎమ్ఈ'లకు, ఎగుమతిదారులకూ ఓ మహత్తర అవకాశం.
- ముఖ్యంగా 'ఎమ్ఎస్ఎమ్ఈ'లు ఈ అవకాశాన్ని చేజార్చుకోరాదు. మన వస్త్రాలు, యంత్రాలు, ఔషధాలతో అంతర్జాతీయ స్థాయికి చేరాలి... ప్రపంచ ప్రమాణాలను అందుకోవాలి. ప్రస్తుతం ప్రపంచమంతటా లభించే వాటితో పోలిస్తే మరింత మెరుగైన ఉత్పత్తులను మనం అందించాలి.
- మన సముద్ర ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించగల అవకాశాలు మెండుగా ఉన్నాయి. మనం ముందంజ వేస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ పరిస్థితులను తప్పక సద్వినియోగం చేసుకోవాలి.
- వస్త్రాలు, యంత్రసామగ్రి లేదా మందులు... ఇలా భారతీయ ఉత్పత్తులన్నీ ప్రపంచ మార్కెట్లకు చేరాలి...ఏ ఒక్క అవకాశాన్నీ మనం వదులుకోకూడదు.
- ప్రపంచవ్యాప్తంగా లభించే వస్తువులతో పోలిస్తే అత్యుత్తమ నాణ్యత, అందుబాటు ధరతో మన ఉత్పత్తులను సిద్ధం చేయాలి. పంజాబ్‌లోని లూధియానా నుంచి తమిళనాడులోని తిరుప్పూర్ వరకు విస్తరించిన మన వస్త్ర పరిశ్రమకు అంతర్జాతీయ మార్కెట్లకు చేరగల అపార సామర్థ్యం ఉంది.
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల నేపథ్యంలో కేరళం నుంచి గుజరాత్ దాకా... తమిళనాడు నుంచి బెంగాల్ వరకూ గల మన మత్స్యకారులకు రొయ్యల ఎగుమతి అవకాశాలు ఇప్పుడు గణనీయంగా పెరిగాయి.
- భారత్‌లో సుస్థిర, శక్తియుత ప్రజాస్వామ్యం సహా పటిష్ఠ న్యాయ వ్యవస్థ ఉంది. రాజ్యాంగం మనకు దిశానిర్దేశం చేస్తుంది.. భారత్ కు గల ఈ వాస్తవిక సామర్థ్యాన్ని ప్రపంచం ఇప్పుడిప్పుడే గుర్తిస్తోంది.



**"నేను సగర్వంగా చెబుతున్నాను... 'ఒకే దేశం - ఒకే రాజ్యాంగం' గురించి నేడు, ప్రతి భారతీయుడూ మాట్లాడగలడు. అలాగే, సర్దార్ పటేల్ స్వప్నం 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్' సాకారానికి మేం కట్టుబడి ఉన్నాం."**

*(స్వాతంత్ర్య దినోత్సవం-2019 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*

స్వాతంత్ర్య దినోత్సవం-2019 నాటి చిత్రం

# యువ శక్తి...
# డిజిటల్ విప్లవం

*'స్టార్టప్ ఇండియా' నుంచి 'ఏఐ నైపుణ్య శిక్షణ' వరకూ దేశ యువతరాన్ని 'వికసిత్ భారత్' కీలక శక్తిగా, ప్రధాన లబ్ధిదారుగా.. ఎర్రకోట నుంచి ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు...*

- వికసిత్ భారత్ ప్రస్థానంలో యువతరానిదే కీలక పాత్ర.. అలాగే, ఈ కల సాకారమైతే అత్యధిక ప్రయోజనం పొందేదీ యువతరమే.
- స్టార్టప్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా, ప్రస్తుతం దేశంలో 2.5 లక్షలకు పైగా నమోదిత అంకుర సంస్థలున్నాయి. వీటి కోసం ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయలతో 'ఆవిష్కరణ నిధి'ని ప్రకటించింది.
- సగటున 28 ఏళ్ల వయస్సు గల యువత సారథ్యంలోని భారత ప్రైవేట్ అంకుర సంస్థలు తొలి ప్రయత్నంలోనే సొంత ఉపగ్రహాలు, రాకెట్ల ప్రయోగంలో అద్భుత విజయం సాధించాయి.
- రాబోయే ఏడాది కోటి మంది యువతకు కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యంలో శిక్షణ లభిస్తుంది. తద్వారా వారు అంతర్జాతీయ ఏఐ శకంలో ముందంజ వేయగలరు.
- దేశంలో 2004-2014 మధ్య విశ్వవిద్యాలయాలు సుమారు 350 కాగా, నేడు 650 కొత్తగా ఏర్పాటవడంతో ఈ సంఖ్య 1,000కి చేరువైంది.
- అలాగే, 2014కు ముందు వైద్య విద్యలో సీట్లు 400 మాత్రమే... నేడు దాదాపు వాటి సంఖ్య 850కి చేరగా, విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా ఇప్పుడు భారత్ వైపు చూస్తున్నాయి.
- మేం 10,000కు పైగా 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'ను బాలలకు అందుబాటులోకి తెచ్చాం.
- దేశంలో 2014కు ముందు జీవ ఆర్థిక వ్యవస్థ వార్షిక పరిమాణం ₹60,000 కోట్లు కాగా, నేడు ₹20 లక్షల కోట్లకు దూసుకెళ్లింది.
- ఇక 2009–10 మధ్య విద్యుత్ వాహనాల విక్రయం కేవలం 1.5 లక్షలు కాగా, 2025–26 నాటికి వాటి సంఖ్య 25 లక్షలకు చేరింది.
- మేడ్ ఇన్ ఇండియా' విమానాల తయారీ దిశగా మేం విజయం సాధించాము.. ఈ మేరకు రక్షణరంగ రవాణా విమానం 'సి295' తన తొలి ప్రయాణాన్ని ఇప్పటికే విజయవంతంగా పూర్తిచేసింది.
- డ్రోన్ల ద్వారా గ్రామాల్లో 'స్వామిత్వ' పథకం విజయవంతంగా అమలవుతోంది.. తద్వారా దాదాపు 3.25 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం కలిగింది.
- మధ్యతరగతి కుటుంబాలపై భారం తగ్గిస్తూ, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయం కల్పించాలని మేం నిర్ణయించాం.

**"ఒకప్పుడు భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచం అధిక ముప్పులో గలదిగా పరిగణించేది. కానీ, దేశంలో సంస్కరణల వేగం మన ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తోందని అదే వ్యక్తులు, సంస్థలు నేడెంతో విశ్వాసంతో చెబుతున్నాయి."**

*(స్వాతంత్ర్య దినోత్సవం-2018 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*





స్వాతంత్ర్య దినోత్సవం-2018 నాటి చిత్రం

# క్రీడారంగంలో భారత్ వికాసం

# మాదకద్రవ్య రహిత భారత్

*మన దేశం 2036 ఒలింపిక్స్, 2030 కామన్వెల్త్ క్రీడల నిర్వహణకు సన్నద్ధం కావాలని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు...*

- క్రీడాకారులు తప్పక రాణిస్తారు... కాబట్టే, క్రీడా వేదికలపై ఇప్పుడు భారత జాతీయ గీతం వీనుల విందుగా వినిపిస్తుంటే - త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది.
- టాప్స్' పథకం, ఖేలో ఇండియా గేమ్స్, విశ్వవిద్యాలయ క్రీడలు, శీతాకాల క్రీడలు, బీచ్ క్రీడలు, క్రీడా మౌలిక సదుపాయాలు, శిక్షణ, స్పోర్ట్స్ మెడిసిన్-న్యూట్రిషన్... తదితరాలన్నిటా అత్యుత్తమ స్థాయి దిశగా భారత్ దూసుకెళ్తోంది.
- మన దేశం 2036లో ఒలింపిక్స్ ఆతిథ్యానికి బలమైన పోటీదారుగా ముందడుగు వేస్తోంది. అలాగే, 2030లో కామన్వెల్త్ క్రీడలకూ భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోంది.
- ఒలింపిక్స్ లో దాదాపు 325 నుంచి 350 ఈవెంట్లకుగాను మూడింట రెండు వంతుల పోటీలలో భారత్ అసలు పాల్గొనడం లేదు. దీనిపై దృష్టి సారిస్తూ, ప్రతిభావంతుల అన్వేషణ కార్యక్రమం (టాలెంట్ హంట్ క్యాంపెయిన్) ప్రారంభించాలని భావిస్తున్నాం.
- దేశంలో 2036 నాటికి క్రీడాకారులు తయారు కావాలంటే నేడు 5 నుంచి 15 ఏళ్ల వయస్సున్న బాలల్లో క్రీడా ప్రతిభను అన్వేషించేందుకు అన్ని గ్రామాలు, నగరాలు, పాఠశాలల్లో తగిన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంది.
- మాదకద్రవ్యాల వినియోగం ఒక పెద్ద సంక్షోభంగా మారుతోంది... కాబట్టి, 'మాదకద్రవ్య రహిత భారత్' మనందరి సమష్టి బాధ్యత కావాలి.
- ఈ దిశగా 100 వారాల కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు దేశంలోని సామాజిక, సాంస్కృతిక సంస్థలు, ఆధ్యాత్మిక గురువులు ఏకమయ్యారు. ప్రతి కుటుంబం ఈ ప్రచారంలో భాగం కావాలని ఆకాంక్షిస్తున్నాను.



**"కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడు రణ క్షేత్రంలోనే శ్రీకృష్ణుడిని అనేక ప్రశ్నలు అడిగిన సందర్భంగా - ఏదైనా బృహత్కార్యం ఫలితం దాన్ని చేపట్టే వ్యక్తి మానసిక స్థితిపైనే ఆధారపడి ఉంటుందని కృష్ణ భగవానుడు తేటతెల్లం చేశాడు."**

*(స్వాతంత్ర్య దినోత్సవం-2017 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*

*స్వాతంత్ర్య దినోత్సవం-2017 నాటి చిత్రం*

# నక్సలిజం అంతం: ఇప్పుడిక
# కొత్త సవాలు.... 'మేధావి నక్సల్స్'

*నాలుగు దశాబ్దాల నక్సలిజాన్ని, విజయవంతంగా అంతమొందించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావించారు. అలాగే, 'మేధావి నక్సలైట్ల'ను గుర్తించి, దూరం పెట్టాలని పిలుపునిచ్చారు...*

- నక్సలిజం, మావోయిజం లక్షలాది యువత భవిష్యత్తును నాశనం చేశాయి. నాలుగు దశాబ్దాల ఈ బెడద నుంచి సామాన్యుల రక్షణలో 3,500 మందికి పైగా పోలీసులు, భద్రత సిబ్బంది వీరమరణం పొందారు.
- నాకు 2014లో దేశానికి సేవ చేసే అవకాశం లభించినప్పుడు, నక్సలిజం నుంచి విముక్తిపై తొలిరోజునే మేం శపథం పూనాం. తదనుగుణంగా నేడు నక్సలైట్-మావోయిస్ట్ హింసకు చివరి శ్వాస వదిలే శక్తి కూడా లేకుండా పోయింది.
- ఒకప్పుడు నక్సలైట్ల తుపాకీ మోత మారుమోగి, రక్తంతో తడిసిన ప్రాంతాలు నేడు ఆ బెడద నుంచి విముక్తి పొందాయి. ఇప్పుడక్కడ అభివృద్ధి, విశ్వాసం, కృషి అనే త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది.
- అడవుల నుంచి సాయుధ నక్సల్స్ ఏరివేతలో, ఆ ముప్పు నుంచి దేశాన్ని విముక్తం చేయడంలో మేం విజయం సాధించాం. అయితే, సాయుధ నక్సల్స్ అంతరించినప్పటికీ, 'మేధా నక్సల్స్'తో ముప్పు పొంచి ఉంది. వారిప్పుడు ఏదో ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.
- వీరు హింస, అరాచకాల సృష్టికి మార్గాన్వేషణ చేస్తున్నారు... సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఎత్తుగడలను అనుసరిస్తున్నారు. ఈ మానసిక నక్సల్స్ ను గుర్తించి, వేరుచేయాలి. వికసిత భారత్ రూపకల్పన దిశగా ప్రధాన స్రవంతి కృషిలో దేశ యువతను అనుసంధానించాలి.
- ఈ సవాలును మనం తక్కువ అంచనా వేయరాదు.. మరింత అప్రమత్తంగా ఉండాలి. మావోయిస్టు భావజాలం గల వ్యక్తులు ఏళ్ల తరబడి అధికార కేంద్రాలలో స్థానం ఏర్పరచుకుని, విధానాలను కూడా ప్రభావితం చేశారు.

"దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటుండటం వాస్తవమే... కానీ, వాటితోపాటు దేశానికి అపార సామర్థ్యం ఉందని మనం మర్చిపోకూడదు. ఆ శక్తిని మనం సద్వినియోగం చేసుకుంటే పరిష్కార మార్గాలు లభిస్తాయి."

*(స్వాతంత్ర్య దినోత్సవం–2016 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*



*స్వాతంత్ర్య దినోత్సవం–2016 నాటి చిత్రం*

# సురక్షిత, సమర్థ భారత్..
# రక్షణ రంగంలో విప్లవం

*ఆధునిక యుద్ధ స్వభావం మారుతున్న నేపథ్యంలో పౌర రక్షణ వ్యవస్థ ఆధునికీకరణ సహా 'మిషన్ సుదర్శన్ చక్ర'తో పాటు రక్షణ ఎగుమతులలో పురోగతిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు...*

- ఆధునిక యుద్ధ స్వభావం అనుక్షణం మారిపోతోంది. ఏ యుద్ధమైనా సరిహద్దులకు పరిమితం అవుతుందనే భరోసా ఇప్పుడెంతమాత్రమూ లేదు. అది రిఫైనరీలు, బ్యాంకింగ్ రంగం లేదా డేటా సెంటర్లను లక్ష్యం చేసుకోవచ్చు... అలాగే, మౌలిక సదుపాయాలు, కర్మాగారాల ధ్వంసం దాకా వెళ్తోంది.
- భవిష్యత్తులో శక్తిమంతమైన పౌర రక్షణ వ్యవస్థ ఏర్పాటుకు హామీ ఇస్తూ, పౌరులకు ఆధునిక వ్యవస్థలపై అవగాహన కల్పిస్తామని నేనివాళ ఎర్రకోట నుంచి ప్రకటిస్తున్నాను.
- ఆధునిక సంక్షోభాల నుంచి పౌరుల రక్షణకు, ఆధునిక సవాళ్లను అధిగమించడానికి మనమొక భారీ స్వచ్ఛంద పౌర రక్షణ దళాన్ని ఏర్పాటు చేయబోతున్నాం.
- రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధనకు ప్రత్యామ్నాయం మరేదీ ఉండదు. అత్యాధునిక రక్షణ సాంకేతికతలను మనమే రూపొందించి, ప్రపంచ సరఫరాదారుగా ఎదగాలి.
- డ్రోన్లు, కౌంటర్-డ్రోన్ వ్యవస్థలను మనం తయారు చేసుకోవాలి. హైపర్‌సోనిక్ రక్షణ సాంకేతికతలలో అగ్రస్థానానికి చేరాలి.. ఈ రోజుల్లో సైబర్ భద్రత కూడా ఇంటింటికీ ఆందోళనగా మారుతోంది. ఈ రంగంలోనూ మనం యువతరం సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.
- కొన్నేళ్ల కిందట మేం 'మిషన్ సుదర్శన్ చక్ర'ను ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా ముమ్మర కృషి సాగుతోంది. మన రక్షణ ఎగుమతులు దాదాపు 50 రెట్లు పెరిగాయి.. మన ఆయుధాలు సుమారు 100 దేశాలకు సరఫరా అవుతున్నాయి. ప్రపంచ వేదికపై భారత్ ప్రతిష్ఠ క్రమంగా పెరుగుతోంది.



**"ప్రజాస్వామ్యంలో జన భాగస్వామ్యమే అతిపెద్ద సంపద. మన 125 కోట్ల మంది పౌరుల భాగస్వామ్యంతో దేశం నడిస్తే, ప్రతి క్షణం 125 కోట్ల అడుగులు ముందుకెళ్తుంది. అందుకే, 'టీమ్ ఇండియా' భావనతో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యమిస్తున్నాం."**

*(స్వాతంత్ర్య దినోత్సవం-2015 సందర్భంగా ఎర్రకోట పనుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*

స్వాతంత్ర్య దినోత్సవం-2015 నాటి చిత్రం

## నారీశక్తి, సామాజిక భద్రత

# జన గణనలో భాగస్వామ్యానికి పిలుపు

***భరతమాత పుత్రికల విజయాల నుంచి చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పన సహా జన గణనలో పాల్గొనడం దాకా... దేశ ప్రగతిలో ప్రతి పౌరుడి పాత్రపై ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.***

- యుద్ధ లేదా పౌర విమానయానం, 'స్టెమ్' విద్య లేదా సాయుధ దళాలు- రంగం ఏదైనా.. భరతమాత పుత్రికలు ముందు వరుసలో నిలుస్తున్నారు.
- సనంద్ లో గల ఒక సెమీకండక్టర్ ప్లాంటును ఇటీవల నేను సందర్శించాను.. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరి పుత్రికలు పని చేస్తుండటం గమనించాను.
- పాస్‌పోర్ట్ అంటే ఏమిటో కూడా తెలియని గ్రామాల నుంచి వచ్చిన వీరు, విదేశాల్లో శిక్షణ పొంది మరీ.. నేడు చిప్ తయారీ రంగంలో పని చేస్తున్నారు.
- దేశంలో 3 కోట్ల మందిని 'లక్షాధికారి సోదరి' జాబితాలో చేర్చాలని మేం లక్ష్యనిర్దేశం చేసుకున్నాం. దాన్ని ఇప్పటికే అధిగమించిన నేపథ్యంలో ఇప్పుడు 6 కోట్ల లక్ష్యంవైపు అడుగులు వేస్తున్నాం.
- పార్లమెంటులో 'నారీశక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ల చట్టం)ను ఆమోదించాం. తద్వారా చట్టసభల్లో మన తల్లులు-అక్కచెల్లెళ్లకు 33 శాతం ప్రాతినిధ్యం దక్కాలని ఆకాంక్షిస్తున్నాను.
- దేశంలో 2014కు ముందు 25 కోట్ల మందికి మాత్రమే సామాజిక భద్రత ఉండేది. అయితే, దశాబ్దం వ్యవధిలోనే మేం 100 కోట్ల మందిని సామాజిక భద్రత వలయంలోకి తెచ్చాం.
- ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా 70 ఏళ్లు పైబడిన వృద్ధులకూ రూ.5 లక్షల దాకా ఉచిత చికిత్స, మందులు లభిస్తున్నాయి. దీంతో వారి కుటుంబాలకు ₹2 లక్షల కోట్ల దాకా సొమ్ము ఆదా అయింది.
- ఎర్రకోట నుంచి 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతినల) గురించి మాట్లాడాను. దేశం ఆత్మగౌరవంతో ముందుకు వెళ్లేందుకు, లక్ష్యాలను అధిగమించగల సామర్థ్యం సంతరించుకోవడానికి ఇవి అపారంగా తోడ్పడ్డాయి. బానిస మనస్తత్వం నిర్మూలనకు మనం అనుక్షణం కృషి చేస్తూనే ఉండాలి.
- వ్యక్తిగత లబ్ధికన్నా దేశ ప్రయోజనాలకే మనం సదా ప్రాధాన్యమివ్వాలి... మన కర్తవ్య నిబద్ధతే మనకొక గుర్తింపుగా మిగలాలి.

**"నా దేశ ప్రజలారా, నా మాటను విశ్వసించండి... మీకు నేనొక భరోసా ఇస్తున్నాను. మునుపటి దోషాలను, వాటికి దారితీసిన పరిస్థితులను వదిలేద్దాం. సద్భావన, సోదరభావంగల మార్గంలో సాగుతూ దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు సంకల్పిద్దాం. ఈ స్వప్నాన్ని సాకారం చేయగలమన్న ఆత్మవిశ్వాసం నాలో మెండుగా ఉంది."**

*(స్వాతంత్ర్య దినోత్సవం-2014 సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని ప్రసంగంలోని వ్యాఖ్య)*



*స్వాతంత్ర్య దినోత్సవం-2014 నాటి చిత్రం*

విభజన విషాదాల స్మృతి దినం

# భారతదేశ ఐక్యత, సమగ్రత, శాంతి
## పరిరక్షణ కోసం దృఢ సంకల్పం

*దేశ విభజన ఫలితంగా ఏర్పడ్డ బాధను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. ద్వేషం, హింస కారణంగా లక్షలాది మంది ప్రజలు నిర్వాసితులయ్యారు, ఎంతో మంది తమ ప్రాణాలను కూడా కోల్పోయారు. ఆ వ్యక్తుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకుంటూ వారిని గౌరవించడం కోసం, ఆగస్టు 14వ తేదీని 'విభజన విషాదాల స్మృతి దినం'గా పాటించాలని నిర్ణయించారు. వివక్ష, విద్వేషం, అసూయ అనే విషాన్ని తుడిచిపెట్టి, మానవతా దృక్పథాన్ని, ప్రేమను మరింత బలపరచడానికి ఈ రోజు మనకు ప్రేరణనిస్తుంది...*



### విభజన గాయం.. దేశ వేదన అధ్యాయం

భారతదేశం 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. ఏ దేశానికైనా ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవం ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని ఇచ్చే సందర్భం. అయితే, స్వాతంత్ర్య ఆనందోత్సవాలతో పాటు, దేశం విభజన తెచ్చిన తీవ్ర గాయాన్ని, వేదనను కూడా భరించాల్సి వచ్చింది.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన భారతదేశం విభజన హింసాత్మక వేదనను ఎదుర్కొంది, ఇది లక్షలాది మంది భారతీయుల మనస్సులపై ఆరని గాయాలను మిగిల్చింది. మానవ చరిత్రలోనే అతిపెద్ద నిర్వాసిత ఘటనలలో ఒకటిగా నిలిచిన ఈ విభజన దాదాపు 2 కోట్ల మంది ప్రజలపై ప్రభావం చూపింది. లక్షలాది కుటుంబాలు తమ తరతరాల గ్రామాలు, పట్టణాలు లేదా నగరాలను వదిలివెళ్లవలసి వచ్చింది. శరణార్థులుగా నూతన జీవితాలను ప్రారంభించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది వారినీ, వారి కుటుంబాలను ఎంతో వేదనకు గురిచేసింది.



## పౌరులందరికీ ఆత్మీయ అభివందనాలు: ప్రధాని నరేంద్ర మోదీ

దేశ విభజన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ నేడు మనం 'విభజన విషాద స్మృతి దినం' సందర్భంగా నివాళులర్పిస్తున్నామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ విభజన వల్ల బాధితులైనవారందరి ధైర్యసాహసాలను మనం గౌరవించుకుంటున్నాం. చరిత్రలోని ఆ రోజులు కోట్ల మంది జీవితాలను చిన్నాభిన్నం చేసింది. కుటుంబాలు నిరాశ్రయమయ్యాయి, ఆత్మీయులను కోల్పోయాయి. ప్రజలు వర్ణించలేని వేదనను అనుభవించారు. అయినప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి, ప్రజలు తమ జీవితాలను మొదటి నుండి పునర్ నిర్మించుకున్నారు, కష్టాలను విజయాలుగా మలుచుకున్నారు. దేశ పురోగతికి అమూల్యమైన సహకారాన్ని అందించారు. వారి జీవన ప్రయాణాలు మానవ సంకల్పశక్తినే స్మరింపజేస్తాయి. ఈ రోజు మన దేశంలో సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించుకోవాలనే మన నిశ్చయాన్ని మరింత బలపరుస్తుందని ఆశిస్తున్నాం. అందరం కలసి వికసిత భారత్ నిర్మాణానికి కృషి చేద్దాం. విభజన విషాద స్మృతి దినం సందర్భంగా, ఆ భయంకరమైన కాలం నుండి బయటపడి దేశ పురోగతికి విశేషంగా కృషి చేసిన తోటి పౌరులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నాను. తమ ధైర్యసాహసాలు, సహనంతో, ప్రతీకూల పరిస్థితుల్లో కూడా తమ సంకల్పాన్ని ఎలా నెరవేర్చుకోవచ్చో వారు నిరూపించారు. జాతీయ సామరస్యం, ఐక్యతభావనను మనం మరింత బలోపేతం చేసుకుందాం.



## 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' మన అంతిమ లక్ష్యం కావాలి: అమిత్ షా

1947 ఆగస్టు 14వ తేదీ మానవ చరిత్రలోనే అత్యంత దారుణమైన అధ్యాయాలలో ఒకదానికి సాక్ష్యంగా నిలిచిందని, ఆ సమయంలో లక్షలాది మంది ప్రజలు అమానుషమైన వేదనను భరిస్తూ ప్రాణాలు కోల్పోయారని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కోట్లాది మంది ప్రజలు తమ ఇళ్లను, ఆస్తులను, ఆత్మీయులను వదులుకోవాల్సి వచ్చి నిరాశ్రయులయ్యారు. దేశ విభజన తెచ్చిన బాధను చరిత్ర ఎప్పటికీ మరచిపోలేదు. ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ, అకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన వారికి వినమ్ర నివాళులర్పిస్తున్నాను. 'విభజన విషాద స్మృతి దినం' పాటించడం ద్వారా, నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ విషాదకర జ్ఞాపకాలను యువతకు తెలియజేస్తోంది. దేశాన్ని మళ్లీ ముక్కలు చేయాలని చూసే శక్తులు ఎప్పటికీ విజయం సాధించకుండా చూడటమే కాకుండా, 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' అనేది మన అత్యున్నత లక్ష్యంగా ఉండేలా ఇది గుర్తు చేస్తుంది.



## దృఢమైన, సామరస్యపూర్వకమైన, సుందరమైన భారతదేశాన్ని నిర్మించడం మన బాధ్యత: రాజ్‌నాథ్ సింగ్

'విభజన విషాద స్మృతి దినం' అనేది దేశ విభజన నాటి విషాదాన్ని గుర్తు చేస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆ విషాదం లక్షలాది కుటుంబాల జీవితాలను తీవ్రమైన దుఃఖంలోకి, నిరాశ్రయంలోకి, అనిశ్చితిలోకి నెట్టివేసింది. ఇది కేవలం చరిత్రలోని ఒక వేదనతో కూడిన అధ్యాయం మాత్రమే కాదు, తమ ఇళ్లను, కుటుంబాలను, ఆస్తులను, ఆత్మీయులను కోల్పోయినప్పటికీ, తమ జీవితాలను తిరిగి నిర్మించుకోవాలని సంకల్పించిన కోట్లాది మంది వ్యక్తుల పోరాటం, ధైర్యం, త్యాగం, సహనానికి నిదర్శనం. విషాదమైన చారిత్రక జ్ఞాపకాలను కేవలం స్మరించుకోవడం మాత్రమే సరిపోదని ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. వాటి నుండి పాఠాలు నేర్చుకుని, ఏ సమాజం కూడా మళ్లీ విభజన వేదనను అనుభవించాల్సిన అవసరం లేని ఒక బలమైన, సామరస్యపూర్వకమైన, సుందరమైన భారతదేశాన్ని నిర్మించాలనే మన బాధ్యత గుర్తు చేస్తుంది. విభజన సందర్భంగా ప్రాణాలు అర్పించిన వ్యక్తులందరికీ, అలాగే తమ మాతృభూమి నుండి నిరాశ్రయులైన వేలాది కుటుంబాలకు వినమ్ర నివాళులర్పిస్తున్నాను. ●






# అనుకూల వాతావరణంతో పారిశ్రామిక విప్లవానికి నూతన ఉత్తేజం

*అభివృద్ధి జరగాలంటే కేవలం మౌలిక వసతులు అందుబాటులో ఉంటే సరిపోదు. సమగ్రమైన పారిశ్రామిక వ్యవస్థ, అనుకూలమైన వాతావరణం కూడా ఎంతో అవసరం. ఆంధ్రప్రదేశ్‌లో అటువంటి వాతావరణం రూపుదిద్దుకుంటోంది. అందుకే ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అమితాసక్తిని చూపుతున్నాయి. ఈ అభివృద్ధి వేగాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ, ఆంధ్రప్రదేశ్‌లో రూ. 17,900 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు...*



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించిన అల్లూరి సీతారామరాజు విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో భారీ మార్పులను ఆకాంక్షిస్తూ, సాఫ్ట్ వేర్ రంగంలో ఉన్న గుర్తింపుతో పాటు రాష్ట్రం శక్తివంతమైన తయారీ కేంద్రంగా ఎదుగుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్తులో ఉద్యోగాలు, సాంకేతిక ఆధారిత పరిశ్రమలకు కొత్త వాతావరణాన్ని ఏర్పాటు చేస్తుంది. 'స్వర్ణాంధ్రప్రదేశ్' దార్శనికతను ముందుకు తీసుకెళ్తూ, ఆగస్టు 1న విజయనగరం జిల్లా భోగాపురంలో రూ. 17,900 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ప్రఖ్యాత గిరిజన నాయకుడు అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తూ, ఈ పవిత్ర నేల నుండి ప్రారంభమైన కొత్త విమానాశ్రయం ప్రాంతీయాభివృద్ధికి కీలకమైన రన్‌వేగా, యువత ఉజ్వల భవిష్యత్తుకు బలమైన వేదికగా ఉపయోగపడుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఈ కొత్త విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని ప్రభుత్వం అధికారికంగా నిర్ణయించినట్లు ప్రధాన మంత్రి ప్రకటించారు. ఈ చిరస్మరణీయమైన నివాళి విమానాశ్రయం గుండా వెళ్లే ప్రతి ప్రయాణికుడిలో దేశభక్తి భావనను నింపుతుందనే నమ్మకాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రాజెక్టులలో భాగంగా ప్రధాని దృష్టి సారించిన ప్రధానాంశాలు:

- ఒక లక్ష కోట్ల రూపాయలకు పైగా విలువైన రైల్వే ప్రాజెక్టులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి.
- రాష్ట్రంలోని మొత్తం రైలు నెట్ వర్క్ విద్యుదీకరించబడింది. అలాగే 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు.
- సాఫ్ట్ వేర్, సాంకేతిక రంగాలలో రాష్ట్ర యువత సాధించిన అంతర్జాతీయ గుర్తింపును ఆయన ప్రశంసించారు.
- దేశంలోనే అవకాశాలను కల్పించడం ద్వారా యువ నైపుణ్యాన్ని గరిష్టంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది.
- ప్రభుత్వం ప్రస్తుతం సెమీకండక్టర్ల వంటి భవిష్యత్, సాంకేతికత ఆధారిత పరిశ్రమలపై ప్రధానంగా దృష్టి సారిస్తోంది.
- గూగుల్ $15 బిలియన్ల భారీ క్యాంపస్ ప్రకటనను ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో ప్రపంచ పెట్టుబడిదారులకు పెరుగుతున్న ఆసక్తికి ఇది స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు.
- అనేక ఇతర అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ కొత్త అవకాశాల కోసం చూస్తున్నాయి. ఇది రాష్ట్ర, దేశ యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది.
- నక్కపల్లి వద్ద భారీ ఫార్మా పార్క్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తోంది.
- రాయలసీమ ప్రాంతంలో పునరుత్పాదక ఇంధన రంగానికి రూ. 5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించబడ్డాయి.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ లో చేసిన గత మూడు పర్యటనలలోనే రూ. 2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు.

**₹29,000 కోట్ల భారీ పెట్టుబడితో 'ఉడాన్' పథకం రెండవ దశ ఇటీవల ప్రారంభించారు.**

**నిర్వహణలో ఉన్న విమానాశ్రయాలు**






"నేడు భారత్ బ్లూ ఎకానమీని నిరంతరం బలోపేతం చేస్తోంది. ఈ ప్రాంతం మొత్తాన్ని ఒక తీర ప్రాంత పారిశ్రామిక నడవాగా అభివృద్ధి చేయడమే మా దార్శనికత. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని, విశాఖపట్నం నుండి కృష్ణపట్నం వరకు విస్తరించి ఉన్న ప్రస్తుత ఓడరేవులను ఆధునీకరిస్తున్నాం. వీటితో పాటు, మూలపేట, రామాయపట్నం వద్ద కొత్త ఓడరేవులను కూడా నిర్మిస్తున్నాం."

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

# ప్రపంచ ప్రగతికి దిశానిర్దేశం చేస్తున్న భారత యువత

***కర్ణాటకలోని మైసూరులో 'స్వామి వివేకానంద సాంస్కృతిక యువజన కేంద్రం - వివేక మెమోరియల్'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. స్వామి వివేకానందను భారత చైతన్యానికి ప్రతీకగా అభివర్ణించిన ఆయన, నేడు దేశ యువత ప్రపంచ అభివృద్ధికి నూతన ఉత్తేజాన్ని అందిస్తోందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. స్వామి వివేకానంద కలలు గన్న భారతదేశాన్ని నిర్మించడం ప్రస్తుత తరం యొక్క ముఖ్యమైన బాధ్యత అన్నారు.***



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రామకృష్ణ మిషన్ బోధనలతో తనకున్న నిగూఢ ఆధ్యాత్మిక అనుబంధాన్ని స్మరించుకుంటూ, తన ప్రారంభ రోజుల నుండి నేటి బాధ్యతల వరకు వ్యక్తిగత ప్రయాణంపై ఈ సంస్థ చూపిన అపారమైన ప్రభావాన్ని గుర్తు చేసుకున్నారు. కొత్తగా నిర్మించిన 'స్వామి వివేకానంద సాంస్కృతిక యువజన కేంద్రం – వివేక స్మారక్' వారసత్వాన్ని పురస్కరించుకుని, ఆ మహనీయ సాధువు, కువెంపు వంటి స్థానిక పండితులు, నగర మేధో వారసత్వాన్ని అనుసంధానించే ప్రగాఢ చారిత్రక అంశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు.

130 ఏళ్లకు క్రితం, నాటి మైసూరు మహారాజు ఒక యువ సన్యాసికి ఏ విధంగా గుర్తింపునిచ్చి, ఆదరించిన తీరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుర్తు చేసుకున్నారు. ఆనాడు తనకు లభించిన మద్దతును స్వామి వివేకానంద అమెరికా పర్యటనలో అత్యంత కృతజ్ఞతభావాన్ని పొందారు. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. "వాస్తవికంగా, వివేకానందుడు ఇతరుల కోసం జీవించేందుకు తాను జీవించాడు. ఈ మంత్రాన్నే మార్గదర్శకంగా చేసుకుని, ఈ ఆశ్రమం వందేళ్ల వైభవాన్ని పూర్తి చేసుకుంది" అని పేర్కొన్నారు.

స్వామి వివేకానంద కాలంలో భారతీయ యువత అనుభవించిన అణచివేత స్థితిని, నేడు ప్రపంచవ్యాప్తంగా వారికి ఉన్న ప్రభావాన్ని పోల్చి చూపిస్తూ, విద్యా సంపన్నతే దేశ నిర్మాణానికి మూలస్తంభంగా వివేకానంద భావించారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఒకప్పుడు దాస్య శృంఖలాల్లో బంధీ అయిన భారతీయ యువతరం, ఇప్పుడు నభూతో నభవిష్యత్ అనే రీతిలో ప్రపంచ అభివృద్ధిని పరుగులు తీయిస్తోంది.

> **స్వామి వివేకానంద కలలు కన్న భారతదేశ దార్శనికతను సాకారం చేసే బాధ్యత నేటి తరంపైనే ఉంది.**
>
> *నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

**యువత కోసం చేపట్టిన చర్యలు పంచుకున్న ప్రధాని నరేంద్ర మోదీ**

- 14,000 పైచిలుకు పీఎం శ్రీ పాఠశాలలు
- 10,000 పైచిలుకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు
- ఐఐఎం, ఐఐటీల సంఖ్య పెంపు
- ఎంబీబీఎస్ మెడికల్ సీట్లు దాదాపు 1.40 లక్షలకు పెంపు

దేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా, మూడవ అతిపెద్ద అంకుర వ్యవస్థగా, రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ కేంద్రంగా మార్చిన ఘనత యువతకే దక్కుతుంది. దేశ యువత తమలోని అపారమైన సామర్థ్యంతో కృత్రిమ మేధస్సు, డీప్ టెక్, స్పేస్ టెక్నాలజీ, ఆవిష్కరణలలో నూతన, సువర్ణ అధ్యాయాలను లిఖిస్తోంది. 'ఆత్మనిర్భర్ భారత్' ప్రచారం కావచ్చు లేదా 'మేక్ ఇన్ ఇండియా' కావచ్చు, వాటి అంతిమ విజయం వెనుక ఉన్న అసలైన చోదక శక్తి భారతీయ యువశక్తే.



**కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు**

# గువాహటి-తేజ్‌పూర్ జాతీయ రహదారి, గోబర్ధన్ పథకానికి ఆమోదం

*ఈశాన్య భారతంలో రవాణా అనుసంధానాన్ని మెరుగుపరచడానికి, దేశ మౌలిక వసతులను బలోపేతం చేయడానికి, అసోంలో 135.87 కిలోమీటర్ల పొడవైన, నాలుగు వరుసల గువాహటి-తేజ్‌పూర్ నడవా అభివృద్ధికి కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే, భారతదేశంలో ఇంధన రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా, బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి 'గోబర్ధన్' పథకానికి ఆమోదం ముద్ర వేసింది. ఈ రెండు నిర్ణయాలు ఈశాన్య ప్రాంతంలో రవాణా వేగాన్ని పెంచడమే కాకుండా, రైతుల ఆదాయాన్ని పెంచి ఇంధన భద్రతను కూడా బలోపేతం చేస్తాయి.*

**నిర్ణయం:** **₹23,731 కోట్ల వ్యయంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ కోసం ఉద్దేశించిన 'గోబర్ధన్' జాతీయ సమీకృత పథకానికి కేంద్ర మంత్రిమండలి ఆమోదం.**

**ప్రభావం:** దేశ సేంద్రియ వనరులను స్వచ్ఛమైన శక్తిగా, గ్రామీణ శ్రేయస్సుగా, ఆర్థిక వృద్ధిగా మార్చే ఒక చరిత్రాత్మక జాతీయ పథకం. ఈ పథకం 2026–27 ఆర్థిక సంవత్సరం నుండి 2035–36 వరకు అమలు చేయనున్నారు

- హామీతో కూడిన సేకరణ, స్థిరమైన ధరలు, మూలధన మద్దతు, పైప్‌లైన్ అనుసంధానం ద్వారా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిని వేగవంతం చేయడానికి ఒక సమీకృత చట్రం.
- దేశీయ కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిలో దాదాపు పది రెట్లు పెరుగుదల, దేశ ఇంధన భద్రత బలోపేతం.
- రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, ప్రైవేటు పెట్టుబడులు, 'వ్యర్థాల నుండి సంపద' కార్యక్రమాలు,'ఆత్మనిర్భర్ భారత్'కు ప్రధాన ప్రోత్సాహం.

**నిర్ణయం:** **జాతీయ రహదారి-15 వెంబడి బైహతా చారియాలి (గువాహటి, అస్సాం సమీపంలో) నుండి తేజ్‌పూర్ వరకు (మంగళ్‌దాయి బైపాస్ మినహా)15.11 కిలోమీటర్ల 4-లేన్ల రహదారి నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.**

**ప్రభావం:** ఈ ప్రాజెక్టు సగటు ప్రయాణ వేగాన్ని సుమారుగా రెట్టింపు చేస్తుంది, ప్రయాణ సమయాన్ని సగానికి తగ్గిస్తుంది. మొత్తం రహదారి భద్రతను మెరుగుపరుస్తుంది. ఇది ఇంధన వినియోగాన్ని, వాహన నిర్వహణ ఖర్చులను తగ్గించడంతో పాటు, ప్రాంతీయ రవాణాను, సామాజిక–ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

- ఈ ప్రాజెక్టు లో తేజ్‌పూర్ బైపాస్ పై 15 ప్రధాన వంతెనలు, 30 చిన్న వంతెనలు, 19 ఫ్లైఓవర్ లు, ఒక ఏనుగుల కోసం అండర్‌పాస్ నిర్మాణాలు చేయనున్నారు.
- రూ. 8,970.20 కోట్ల వ్యయంతో 135.87 కిలోమీటర్ల పొడవైన రహదారిని నిర్మిస్తారు.
- తేజ్‌పూర్ బైపాస్ పై 4.9 కిలోమీటర్ల పొడవైన అత్యవసర ల్యాండింగ్ సౌకర్యాన్ని అభివృద్ధి చేయనున్నారు.
- ఇది అస్సాం, అరుణాచల్ ప్రదేశ్ లోని కీలక ఆర్థిక, సామాజిక లాజిస్టిక్స్ కేంద్రాలను సజావుగా అనుసంధానిస్తుంది. ●

*కేబినెట్ నిర్ణయాల పత్రికా సమావేశాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*




# 'యువత'
# కోసం ప్రతి నిర్ణయం వారి భవిష్యత్తే లక్ష్యం

***నేడు దేశం, ప్రపంచం ఎదుర్కొంటున్న వైవిధ్యమైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, మన సంకల్పం మరింత బలపడింది. రాబోయే 30-35 సంవత్సరాలలో యువత తమ జీవితంలో చేసే ప్రతి పని వికసిత్ భారత్ వైపు సాగే ప్రయాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే, ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, విద్యార్థులు తీసుకునే ప్రతి నిర్ణయానికి దేశానికి కలిగే ప్రయోజనమే ప్రాతిపదికగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు భారత్ ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వయంసమృద్ధి కోసం కృషి చేస్తోంది. ఈ బలమైన పునాది పైనే ఒక అద్భుతమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలి.***

అభివృద్ధి చెందిన భారత్ వైపు సాగే ఈ ప్రయాణంలో యువత కీలక పాత్రను ప్రధానంగా ప్రస్తావిస్తూ, దేశ బలం యువత సాధికారతతో ముడిపడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ దృక్పథంతో, గతంలో యువతకు అందుబాటులో లేని అనేక రంగాలను ప్రభుత్వం ఇప్పుడు అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ ప్రగతిశీల విధానాల వల్ల దేశవ్యాప్తంగా యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాన మంత్రి ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలను అందజేశారు. ఐఐటీ ఢిల్లీ సోనిపట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'పరమ్ ప్రజ్ఞ' అనే ఏఐ ఆధారిత, అత్యధిక పనితీరు కలిగిన సూపర్ కంప్యూటింగ్ సదుపాయాన్ని కూడా ఆయన ప్రారంభించారు.ఈ సౌకర్యం కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్, వివిధ రకాల

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులతో పంచుకున్న పలు ఆచరణాత్మక జీవిత పాఠాలు...

- విశ్వవిద్యాలయంలో జీవితానికి, బయటి జీవితానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది. ఐఐటీ పరీక్షలకు నిర్ణీత సిలబస్ ఉంటుంది, కానీ జీవితం అనే పరీక్షలో ప్రతీది సిలబస్ బయటనుంచే వస్తుంది.
- క్యాంపస్ జీవితంలో అన్ని భావనలు స్పష్టంగా, ముందే నిర్ణయించబడి ఉంటాయి. కానీ జీవితంలో స్థిరమైన కోర్సు కానీ, నిర్దిష్ట ప్రశ్నాపత్రం కానీ ఉండవు. తరచుగా అసలైన ప్రశ్న ఏమిటో కూడా ఎవరూ చెప్పరు. మీరే ప్రశ్నను గుర్తించాల్సి ఉంటుంది.
- ప్రతి తరం కూడా తన కాలానికి సంబంధించిన సవాళ్లను ఎదుర్కొంటుంది. ప్రతి తరానికి తన జాతి పట్ల బాధ్యత ఉంటుంది. మన దేశం పరాధీన శకాన్ని చూసింది, ఆ సమయంలో ఆ తరం ముందు ఉన్న ఏకైక లక్ష్యం భారతదేశ స్వాతంత్ర్యం.
- మనం ప్రధాన లక్ష్యాలను సాధించడానికి నిర్ణయించినప్పుడు, అనేక అవరోధాలను ఎదుర్కొంటాం. అదే ఇతరులతో మనల్ని మనం పోల్చుకునే ధోరణి. నేటి సోషల్ మీడియా యుగంలో ఈ పోలికలకు అంతం ఉండదు.
- గుర్తుంచుకోండి, జీవితం అనేది లీడర్ బోర్డ్ కాదు. మీ అసలు పోటీ ఇతరులతో కాదు, మీతోనే. నిన్నటి కంటే ఈరోజు మెరుగ్గా ఉండటానికి ప్రయత్నించండి.
- నేడు ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గ్లోబల్ పవర్ బ్యాలెన్స్ క్షణక్షణం మారుతోంది. దీనికి కారణం సాంకేతికత పురోగమిస్తున్న వేగమే.




> జీవితంలో మీ జిజ్ఞాసను కాపాడుకోండి. మీ నేర్చుకునే తత్వాన్ని సజీవంగా ఉంచండి. ఆలోచించకుండా ఆమోదించే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించండి. వాటిని ప్రశ్నించండి. కానీ కేవలం ప్రశ్నలు అడగడంతోనే ఆగిపోకండి. పరిష్కారాలను కనుగొనే ధైర్యాన్ని కూడా కలిగి ఉండండి. ఈ మనస్తత్వమే మీకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెడుతుంది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*

పరిశోధనలలో ఐఐటీ ఢిల్లీ సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు.

ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని మాట్లాడుతూ, గతంలో తాను వర్చువల్ గా ప్రసంగించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ప్రధానమంత్రి అంతరిక్ష రంగంలో తెచ్చిన సంస్కరణల గురించి మాట్లాడారు. అంతరిక్ష రంగం ఒకప్పుడు పూర్తిగా ప్రభుత్వ నిర్వహణలోనే ఉండేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం అదే అంతరిక్ష రంగం వేలాది మంది యువతకు కొత్త అవకాశాల వేదికగా మారింది. మన యువత ఇప్పుడు సొంతంగా లాంచ్ వెహికల్స్ ను తయారు చేస్తూ, రాకెట్లను ప్రయోగిస్తున్నారు. కేవలం కొన్ని దేశాలు మాత్రమే సాధించిన ఈ ఘనతను ప్రస్తుతం మన యువత సాధించింది. ●

ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.




# యూపీఐ సేవలు
## ఇకముందూ ఉచితమే...

***డిజిటల్ చెల్లింపులను మరింత పారదర్శకంగా మార్చేందుకు భారత ప్రభుత్వం పలు కీలక చర్యలు తీసుకుంది. టాక్సేషన్ అండ్ అదర్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్లు, 2026 ఆమోదం పొందడంతో, యూపీఐ లావాదేవీలపై ఛార్జీల విధింపునకు సంబంధించిన నిబంధనలపై స్పష్టత వచ్చింది. సాధారణ వినియోగదారులకు, వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలకు యూపీఐ సేవలు పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయి. డిజిటల్ లావాదేవీలపై విధించే మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎమ్‌డిఆర్) వ్యాపారులకు మాత్రమే వర్తిస్తాయని, వినియోగదారులకు కాదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ ఎమ్‌డిఆర్ ఛార్జీలు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలు తమ మౌలిక సదుపాయాలు, భద్రతపై మరింత పెట్టుబడి పెట్టడానికి సహాయపడతాయి...***

పార్లమెంట్ 'టాక్సేషన్ అండ్ అదర్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్లు, 2026'ను ఆమోదించింది. ఈ చట్టం యూపీఐపై ఎటువంటి పన్నును విధించదని, డిజిటల్ చెల్లింపు వ్యవస్థ వినియోగదారులకు ఉచితంగానే ఉంటుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో స్పష్టం చేశారు. యూపీఐకి సంబంధించి చేసిన ఈ సవరణ కేవలం ఒక అవసరమైన నిబంధన మాత్రమేనని, ఇది వినియోగదారులపై ఎలాంటి పన్ను లేదా లావాదేవీల ఛార్జీని విధించదని ఆమె మరింతగా వెల్లడించారు. యూపీఐ సమగ్ర అభివృద్ధికి చిన్న వ్యాపారులు అత్యంత కీలకమైనందున, వారిపై ఎండీఆర్ విధించే ఉద్దేశం ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

### యూపీఐకి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు...

- యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపిఐ) 2016-17లో ప్రారంభమైనప్పటి నుండి, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే అత్యంత సమగ్రమైన, డైనమిక్ పేమెంట్ వ్యవస్థలలో ఒకటిగా మార్చింది.
- యూపీఐ ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న చెల్లింపు వ్యవస్థ. జూలై 2026లోనే 29.9 లక్షల కోట్ల రూపాయిల విలువైన 2,366 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి.
- యూపీఐ ఇప్పుడు 12 దేశాలలో అనుసంధానించబడి, ఆమోదం పొందింది. ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో యూపీఐని నిరంతరం ప్రోత్సహిస్తోంది.




### భారత ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించిన వివరాలు...

- **వినియోగదారులకు ఉచితం:** చెల్లింపులు చేసే వినియోగదారుల నుంచి లావాదేవీల కోసం ఎటువంటి రుసుము వసూలు చేయబడదు.
- **ఉచిత పీ2పీ లావాదేవీలు:** వ్యక్తుల మధ్య జరిగే అన్ని లావాదేవీలు ఉచితంగానే ఉంటాయి.
- **వ్యాపారులకు నామమాత్రపు ఎండీఆర్:** ఒకవేళ మర్చంట్ డిస్కౌంట్ రేట్ ఛార్జీని వర్తింపజేస్తే, అది డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల కంటే గణనీయంగా తక్కువగా ఉన్న నామమాత్రపు రేటులోనే ఉంటుంది. అలాగే ఇది నిర్దిష్ట పరిమితిని దాటిన పరిమిత సంఖ్యలోని వ్యాపార లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుంది.
- యూపీఐ ద్వారా జరిగే మెజారిటీ వ్యాపార లావాదేవీలు ఉచితంగానే ఉంటాయి. చిన్న దుకాణదారులు, కిరాణా స్టోర్ల యజమానులు యూపీఐ చెల్లింపులను స్వీకరించడానికి ఎండీఆర్ చెల్లించాల్సిన అవసరం లేదు.
- పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007లోని సెక్షన్ 10ఏ కి సవరణను ప్రతిపాదించే 'టాక్సేషన్ అండ్ అదర్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్లు, 2026'ను పార్లమెంట్ ఆమోదించిన తర్వాత, ఎన్‌పీసీఐ నేతృత్వంలోని "యూపీఐ అండ్ సర్వీస్ ఆపరేషన్స్ కమిటీ" ఎండీఆర్ (ఒకవేళ వర్తిస్తే) పై నిర్ణయం తీసుకుంటుంది.

# వికసిత భారత్ లక్ష్యం...
## ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనసు

***భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు శారీరకంగా ఆరోగ్యంగా, మానసికంగా బలంగా, ఆత్మవిశ్వాసంతో నిండిన యువతరం అత్యంత ఆవశ్యకం. అందుకే ఆగస్టు 2న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్ కోసం నషా ముక్త్ యువా' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు...***

> ఒక యువకుడు అనుకోకుండా మాదకద్రవ్యాలకు బానిస అయితే, వారికి అన్ని మార్గాలూ మూసుకుపోయాయని దాని అర్థం కాదు. కుటుంబంలోని పిల్లలు వ్యసనానికి గురైతే... సామాజిక పలుకుబడి అనే ముసుగులో దాన్ని దాచవద్దు. అవసరమైన సహాయాన్ని పొందండి. వైద్య సహాయం ద్వారా మీ బిడ్డ వ్యసనం నుండి బయటపడటానికి ప్రయత్నించండి. మన పిల్లలతో అన్ని విషయాలు బహిరంగంగా మాట్లాడుకునే సంస్కృతిని కూడా పెంపొందించాలి. తద్వారా వారు అలాంటి పరిస్థితిలో చిక్కుకోకముందే మీరు వారికి అండగా నిలవాలి.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*



ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ఈ ప్రచార కార్యక్రమం కేవలం వ్యక్తుల ఆరోగ్యానికి మాత్రమే పరిమితం కాదు, ఇది కుటుంబం, సమాజం, మొత్తం దేశం యొక్క విస్తృత ప్రయోజనాలకు తోడ్పడుతుంది. అందుకే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమాన్ని ఒక విశిష్టమైన సంకల్పంగా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా 28 వేల ప్రాంతాల నుంచి అనుసంధానమైన కోటి పైచిలుకు యువతను ఉద్దేశించి ప్రసంగించారు. దేశం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దృష్టి సారించిన తరుణంలో, దేశ యువత శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటం ఎంతో కీలకమని ప్రధాన మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.
యువత ఆత్మవిశ్వాసంతో నిండి ఉండాలని, మాదక ద్రవ్యాల వంటి వినాశకరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. "125కు పైగా ఆధ్యాత్మిక సంస్థలు, అనేక స్వచ్ఛంద సంస్థల సహకారంతో 'కాశీ డిక్లరేషన్'లో భాగంగా ప్రారంభమైన ఈ సంక్షేమ కార్యక్రమం, ఇప్పుడు విజయవంతంగా ఒక జాతీయ ప్రాజెక్ట్ గా మారింది" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ ప్రచారం యొక్క ఆశయాత్మక 100 వారాల రోడ్ మ్యాప్ ను వివరిస్తూ, "రాబోయే 100 ఆదివారాలు మాదకద్రవ్యాల రహిత భారతదేశం దిశగా వేసే 100 బలమైన అడుగులుగా నిరూపితమవుతాయి. వ్యసనాలకు దూరంగా ఉండటం దేశ భవిష్యత్తుకు, ప్రతి ఒక్కరి జీవితానికి ఎంతో ముఖ్యం" అని ప్రధాన మంత్రి అన్నారు.

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలోని నుండి ప్రధానాంశాలు...

- మాదకద్రవ్యాల వల్ల కలిగే క్షణికానందం చివరికి జీవిత గమనాన్ని, కుటుంబ జీవితాన్ని నాశనం చేయడానికి దారితీస్తుంది.
- మాదకద్రవ్యాల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సామాజిక ఆమోదం లభించకూడదు.
- వ్యసనాన్ని అధిగమించడంలో సామాజిక మద్దతు, యోగా, ధ్యానం, ఆధునిక పునరావాస కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయి.
- అపాయం బారిన పడే అవకాశమున్న పిల్లలను ఈ ఊబిలో పడకుండా కాపాడేందుకు కుటుంబంలో స్వేచ్ఛగా మాట్లాడే సంస్కృతిని పెంపొందించాలి.
- ఉపాధ్యాయులు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను గురించిన చర్చలను పాఠ్యాంశాల్లో చేర్చాలి.
- వ్యసనం నుండి బయటపడిన యువకులు బలహీనులు కారు; వారు నిజమైన యోధులు.

కామన్వెల్త్ క్రీడల పతక విజేతలతో ప్రధాని నరేంద్ర మోదీ సంభాషణ

# భావితరాలకు స్ఫూర్తిదాయక సందేశం...

*స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ క్రీడలలో భారత క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. భారత్ మొత్తం 39 పతకాలను (13 స్వర్ణం, 9 కాంస్యం, 17 రజతం) సాధించింది. ఆగస్టు 10న, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కామన్వెల్త్ క్రీడల విజేతలతో సమావేశమై, దేశానికి కీర్తిని తెచ్చినందుకు వారిని అభినందించారు. ఈ సమావేశంలో, భారత క్రీడారంగంలో వచ్చిన మార్పులు, క్రీడాకారుల విజయాలు, క్షేత్రస్థాయిలో క్రీడా ప్రతిభను పెంపొందించడం, దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని విస్తరించడం వంటి అంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమగ్రంగా చర్చించారు.*



## క్రీడాకారులకు ఆతిథ్యం ఇవ్వడం.. కొంతకాలంగా వస్తున్న సంప్రదాయం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన దాదాపు 12 ఏళ్ల పదవీకాలంలో జాతీయ క్రీడాకారులకు తన అధికారిక నివాసంలో ఆతిథ్యం ఇవ్వడాన్ని ఒక క్రమబద్ధమైన, ఇష్టమైన సంప్రదాయంగా మలచుకున్నారు. దేశానికి విజయాలను అందించడంలో భారతీయ క్రీడాకారులు చూపే అంకితభావంతో కూడిన శ్రమ, వారి స్థిరమైన విజయాలు పాఠశాల విద్యార్థులకు ఎంతో ప్రేరణను ఇస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్రీడాకారులతో ముచ్చటిస్తున్న సమయంలో పేర్కొన్నారు.

## దేశ వీర పుత్రులకు నివాళి

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పాకిస్థాన్ ప్రత్యర్థులను 5-0తో ఓడించిన భారత సైనిక క్రీడాకారుల దేశభక్తిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆ క్రీడాకారులు తమ విజయాన్ని భారత సైన్యంలోని వీరులకు అంకితమిచ్చారు. క్రీడాకారులు తీసుకునే ఇలాంటి నిర్ణయాల పట్ల దేశం గర్వించడమే కాకుండా వారి విజయాలకు గొప్ప గుర్తింపును తీసుకువస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాని సంభాషణ కార్యక్రమంలో ఒక క్రీడాకారునితో సరదాగా మాట్లాడుతూ, తన ఆర్మీ కోచ్ నరేంద్ర రాణా గురించి ప్రస్తావిస్తూ, ప్రధాని, కోచ్ ఇద్దరి పేర్లలో ఉమ్మడిగా 'నరేంద్ర' ఉండటాన్ని తెలుపుతూ ఒక హాస్యభరిత సంఘటనను గుర్తు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా విజేతలతో మాట్లాడుతూ, "మీరు పతకాల సంఖ్యను పెంచడమే కాకుండా, ఒక తరాన్ని కూడా సిద్ధం చేశారు" అని పేర్కొన్నారు.



## మీరాబాయి చాను కళ్లలో నీళ్లు తిరిగిన సందర్భం...

పోడియంపై నిలబడి, జాతీయ గీతాన్ని వింటూ, ఆనందభాష్పాలు రాల్చడం.. స్వర్ణ పతక విజేత మీరాబాయి చాను కామన్వెల్త్ క్రీడల్లో తన కన్నీళ్లను ఆపుకోలేకపోయిన ఆ భావోద్వేగ క్షణానికి సంబంధించిన సందర్భాన్ని పంచుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆమెతో మాట్లాడుతూ, "మీరు దేశానికి ఎంతో గర్వకారణంగా నిలిచారు. ఆ రాలుతున్న కన్నీళ్లను చూస్తుంటే, ఒక్కో బొట్టు నుంచి ఒక్కో స్వర్ణ పతకం జారుతున్నట్లు అనిపించింది" అని పేర్కొన్నారు.

## ఆడేవారే ఎదుగుతారు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ క్రీడాకారులతో సంభాషిస్తూ, క్రీడా వ్యవస్థ అనేది ఒక ఎత్తు అయితే, దేశంలో క్రీడా సంస్కృతి ఏర్పడినప్పుడు మాత్రమే దేశానికి చెందిన క్రీడాకారులు పతకాలు సాధిస్తారని అన్నారు. మిత్రులారా, మీరు ఎంతో గొప్ప పని చేశారు. దేశానికి ఖ్యాతి తెచ్చారు. మీకు నా అభినందనలు. నన్ను నమ్మండి, మీరు విజయాలు సాధిస్తూనే ఉంటారు, మనం ఇక్కడ మళ్లీ కలుస్తాం అని తెలిపారు.

## మీరు మోదీని కలిశారా?

ఒక క్రీడాకారుడు ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ''మేము మా స్నేహితుల బృందంలో ఏదైనా విషయం పై చర్చ వచ్చినప్పుడు 'ఇది నీ మంచి కోసమే.. నువ్వు ఇది చేయాలి' అని చెప్పేవాడిని. అప్పుడు మా స్నేహితులు 'నువ్వు మోదీని కలిశావా? మేము నీ మాట ఎందుకు వినాలి?' అని అడిగేవారు. ఆ క్రీడాకారుడు స్పందిస్తూ, 'సర్, ఈ రోజు నేను మిమ్మల్ని కలిశాను. ఇప్పుడు నేను నా స్నేహితులకు చెప్పగలను, అవును, నేను మోదీని కలిశాను' అని ప్రధానితో తెలిపారు.





**కామన్వెల్త్ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభను కనబరచిన మన పతక విజేతలకు 7, లోక్ కళ్యాణ్ మార్గ్ లో ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. క్రీడలు జరిగిన సమయంలో వారి అనుభవాలను విన్నాను. వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనలతో దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. వారి విజయం ఎంతో మంది యువతకు స్ఫూర్తినిస్తుంది.**

*నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి*

### పతకాల పట్టిక



స్వర్ణం 13



కాంస్యం 17



రజతం 9

మొత్తం 39

*భారత కామన్వెల్త్ విజేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జరిపిన సంభాషణను చూసేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.*

# భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వం

## భారత పూర్వ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆత్మకథ




ప్రధానమంత్రి పూర్తి కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

***ఒక వ్యక్తి ఉదార మనస్సు కలిగి, భారతీయ విలువలలో పాతుకుపోయి ఉన్నప్పుడు, అతడు సమాజంలో లోపాలను వెతకడానికి సమయాన్ని వృథా చేయడు. బదులుగా, సమాజంలోని సానుకూల అంశాలపై దృష్టి సారిస్తాడు. తన విజయంలో సమాజాన్ని సహ భాగస్వామిగా చూస్తాడు. పూర్వ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఈ స్ఫూర్తికి, వ్యక్తిత్వానికి నిదర్శనంగా నిలుస్తారు. అందుకే, ఆయన ఆత్మకథ ఆవిష్కరణోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ పుస్తకాన్ని భారతీయ ప్రజాస్వామ్యానికి, సమాజానికి ఒక చిరస్మరణీయ వారసత్వంగా అభివర్ణించారు***

ఒక వేసవికాలంలో పూర్వ రాష్ట్రపతి ఇంటి వద్ద అగ్నిప్రమాదం జరిగింది. ఆయన తల్లి తన ప్రాణాలను సైతం పక్కనబెట్టి, ఇంటి వస్తువులను కాపాడేందుకు ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలోనే ఆమె మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. చిన్న వయస్సులోనే అలాంటి రీతిలో తల్లిని కోల్పోవడం తీవ్ర బాధాకరం. అలాంటి సంఘటన ఎవరినైనా కృంగిపోయేలా చేస్తుంది. కానీ ఈ పరిస్థితులు పూర్వ రాష్ట్రపతిని మరింత బలంగా మార్చాయి. పొరుగున ఉన్న ఒక తల్లి ఆయన పెంపకంలో సహాయపడింది. ఈ అనుభవం ద్వారా ఆయన సామాజిక ఐక్యత, సామరస్యాల శక్తిని అర్థం చేసుకున్నారు. పుస్తకావిష్కరణ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పూర్వ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కు సంబంధించిన ఈ విషయాన్ని పంచుకున్నారు. పూర్వ రాష్ట్రపతి జీవిత ప్రయాణాన్ని ఆయన స్వంత మాటల్లోనే చదివి, ఆయన రచనలు, అనుభవాలతో మమేకం కావాలని ప్రధాన మంత్రి దేశ యువతరానికి పిలుపునిచ్చారు.

ఈ పుస్తకానికి "ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్" అని అత్యంత సరియైన శీర్షిక ఇచ్చారని పుస్తకావిష్కరణ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. జీవించిన జీవితం, ఎదుర్కొన్న పోరాటాలు ఆయన వ్యక్తిగతమైనవి అయినప్పటికీ, ఆ పోరాటాల ఫలితంగా లభించిన విజయం భారత ప్రజాస్వామ్యానికి చెందినదన్న విషయం దీని వెనుక ఉన్న అంతర్లీన భావన. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "నాకు కోవింద్ గారు చాలా ఏళ్ల క్రితం నుంచి తెలుసు, ఆయనను దగ్గరగా తెలుసుకునే అవకాశం లభించింది. రాష్ట్రపతిగా ఆయన మార్గదర్శకత్వం, నా పట్ల ఆయన చూపిన ప్రత్యేక ఆప్యాయత, అభిమానం నాకు లభించిన గొప్ప ఆస్తి. రామ్ నాథ్ కోవింద్ గారి జీవితాన్ని అర్థం చేసుకుని, ఆయన సామర్థ్యాలను తెలిసిన వ్యక్తిగా, ఈ ఆత్మకథ భారతీయ ప్రజాస్వామ్యానికి, సమాజానికి ఒక గొప్ప వారసత్వంగా నిలుస్తుందని నేను పూర్తి విశ్వాసంతో చెప్పగలను", అని ప్రధాని పేర్కొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యువ తరానికి విజ్ఞప్తి చేస్తూ... ఇది 'రీల్స్', సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల యుగమని, వారు తరచుగా ప్రజలను రకరకాల దిశల వైపు ఆకర్షిస్తుంటారని గుర్తు చేశారు. షార్ట్ కట్ ల కాలంలో కూడా ఒక ముఖ్యమైన పాఠాన్ని గుర్తుంచుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. రైల్వే స్టేషన్ లలో కొంతమంది ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్ ను ఉపయోగించకుండా పట్టాలను దాటుతూ వెళ్తుంటారు. అక్కడ "షార్ట్ కట్ మిమ్మల్ని తుంచేస్తుంది" అని హెచ్చరిక బోర్డులు ఉంటాయి. అలాగే యువత కూడా తాము ఎంచుకునే మార్గం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. యువత తాము అభిమానించే వ్యక్తుల ఆత్మకథలను చదవాలని ప్రధాని ప్రోత్సహించారు. అలాంటి పుస్తకాలు ఆయా కాలాలకు చెందిన చారిత్రక సంఘటనలపై ఒక ప్రత్యేకమైన దృక్పథాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ●



**PMO India**
@PMOIndia

आज जब देश ने विकसित भारत का लक्ष्य तय किया है... तो इसके लिए आवश्यक है... देश का युवा, तन से स्वस्थ हो, मन स्वस्थ हो, आत्मविश्वास से भरपूर हो और ड्रग्स जैसी घातक आदत से हमेशा दूर हो: PM @narendramodi



**Rajnath Singh**
@rajnathsingh

भारत अब रक्षा उपकरणों का दुनिया के लिए निर्माता और निर्यातक बन रहा है। रक्षा उत्पादन और निर्यात में अभूतपूर्व वृद्धि, भारत की बढ़ती आत्मनिर्भरता, सामर्थ्य और वैश्विक पहचान का प्रमाण है।



**Amit Shah**
@AmitShah

सहकारिता के माध्यम से ग्रामीण अर्थव्यवस्था को मजबूत करने की दिशा में आज अलवर में ₹200 करोड़ की लागत से प्रतिदिन 3 लाख लीटर दूध के प्रसंस्करण की क्षमता से युक्त 'अलवर सरस डेयरी' के नवीन प्लांट का ई-शिलान्यास किया। साथ ही, ₹274 करोड़ की लागत से सरस डेयरी से सम्बंधित चार अन्य परियोजनाओं का ई-लोकार्पण भी किया।

आधुनिक तकनीक से युक्त इन संयंत्रों से उत्पादन प्रक्रिया अधिक वैज्ञानिक, पारदर्शी और कम ऊर्जा की खपत वाली बनेगी। इससे क्षेत्र के दुग्ध उत्पादकों को उनके दूध का बेहतर दाम मिलेगा, ग्रामीण क्षेत्रों में रोजगार के नए अवसर सृजित होंगे व प्रदेश में 'सहकार से समृद्धि' का संकल्प और मजबूत होगा।



**Nitin Gadkari**
@nitin_gadkari

📢 उत्तराखंड 🛣️

सीआरआईएफ के तहत उत्तराखंड में कुल 235.42 किलोमीटर लंबाई की 9 सड़कों के चौड़ीकरण और मज़बूती काम के लिए 297.37 करोड़ रुपए की लागत के साथ स्वीकृती दी गई है।

#PragatiKaHighway #GatiShakti



**Shivraj Singh Chouhan**
@ChouhanShivraj

आज लाल किले की प्राचीर से मैं देश के सामने शक्ति की सप्तधारा का आह्वान करता हूं।

1. Manufacturing Power
2. कृषि और Food Processing
3. Technology और Innovation
4. Gati Shakti
5. रक्षा शक्ति
6. Green और Blue Economy
7. भारत का Soft Power

- आदरणीय प्रधानमंत्री श्री @narendramodi जी



**Arjun Ram Meghwal**
@arjunrammeghwal

देश के नौजवानों के लिए बड़ी घोषणा!

- आने वाले एक वर्ष में 1 करोड़ युवाओं को AI स्किल्स की ट्रेनिंग

- युवाओं के उज्ज्वल भविष्य के लिए विभिन्न परीक्षाओं की निःशुल्क ऑनलाइन कोचिंग

#IndiaIndependenceDay

PUSHES FOR SELF-RELIANCE, ENERGY SECURITY, TECH PROWESS; BONANZA FOR YOUTH

# PM offers 7-step plan for Viksit Bharat

FE BUREAU
New Delhi, August 15

PRIME MINISTER NARENDRA Modi on Saturday unveiled a trove of promises for India's youth, offered more support for the unorganised sector and startups and reaffirmed the government's commitment to making India a developed country by 2047. Addressing the nation from Red Fort on the 80th Independence Day, Modi elaborated on his government's accomplishments, while promising faster economic reforms to strengthen the manufacturing sector, achieve scale and foster greater self-reliance on multiple fronts. He laid emphasis on energy security, especially in light of recent threats from external factors.

Acknowledging that coaching for competitive exams has become "a huge burden for middle-class families", he said the government will provide free online coaching for various examinations to the youth. "We have digital public infrastructure, highly talented teachers and educators. By bringing these resources together, we will provide free coaching to the country's young people and build an entire network for this purpose," he said.

He also announced a new scheme to train 10 million young people in artificial intelligence skills to equip them with the skills necessary to "lead in the world of AI".

Modi highlighted that semiconductors, AI, quantum technology, space, robotics and data centres would drive the economy in the future, adding that India should not become merely a market for new technologies but an 'innovation hub'. While three semiconductor manufacturing units are operational in the country, he said another 5-8 semiconductor plants are expected to be set up in the next 7-8 years.

Modi's 13th straight I-Day speech included a decisive response to the disaffection among the country's youth against the backdrop of ongoing protests over exam paper leaks, and the flashpoint in the national capital which led to the education minister's resignation. The PM mentioned the word 'youth' 21 times in his 75-minute speech and referred to the 'young' 23 times.

Continued on Page 2




PM Narendra Modi addresses the nation from Red Fort on 80th Independence Day on Saturday

## PM's PROMISES

- Five-eight more semiconductor plants
- **100 GW** nuclear power capacity by 2047
- Lakhpati Didi target to double to **60 million**
- AI training for **10 million** youth
- Free online coaching for competitive exams
- Talent hunt to identify promising sportspersons

## Sapta Dhara framework

- **Manufacturing:** Enable value chain for small components and large products, from design to manufacturing
- **Agri & food processing:** Farmer access to global markets aided by FTAs, with cuisine, millets, etc
- **Defence:** Emerge as global supplier of next-gen defence tech like drones, hypersonic tech
- **Tech & innovation:** Create hub for emerging tech such as AI, quantum tech, space
- **Green & blue economy:** Global scale in renewable energy, green hydrogen; fisheries, ocean tech
- **Gati Shakti:** High-speed inter-city connectivity via high speed rail; ports to be engines of growth
- **Soft power:** Tap yoga, ayurveda, handicrafts, culture, films, digital content, tourism

# Land, business reforms key to next phase of India's growth: Economists

KRITY AMBEY
New Delhi, 16 August

Resolving domestic policy bottlenecks and creating a more predictable investment environment through land reforms and an improved ease of doing business will be critical to Prime Minister Narendra Modi's push for next-generation reforms, economists said.

In his Independence Day address on Saturday, Modi identified '*Sapta Dhara*', or seven streams of strength — ranging from manufacturing, agriculture and infrastructure to soft power and global influence — that would drive the country's economic transformation. "We are going to move aggressively towards the next-level reform in the coming days," Modi said.

The *Sapta Dhara* spans near-, medium- and long-term reform priorities for India's Viksit Bharat vision for 2047, said Madras School of Economics Director and economist N R Bhanumurthy.

"The road ahead needs more micro reforms than macro reforms, and one such area is easing land acquisition by addressing the gap in land records," Bhanumurthy said. "That is the reason why a few states, particularly in the west and the south, are doing better in the manufacturing sector compared to those in the north and east," he added.

Land reforms assume greater significance amid the government's aim of increasing manufacturing's share of gross domestic product (GDP) to 25 per cent by 2035 from around 16-17 per cent currently.

"India would be better served by looking inward and addressing long-standing policy bottlenecks such as land acquisition and ease of doing business, especially amid external uncertainties," said Crisil Chief Economist DK Joshi.

The government has initiated work to address gaps in land reforms. Finance Minister Nirmala Sitharaman, in the FY25 Budget, announced fiscal support to states for three years for land-related reforms, including land administration, planning and management, urban planning, land usage and building bylaws. However, land reforms remain a state subject, and state governments would also need to ramp up their efforts.

"Once the domestic business environment becomes more predictable, a stable and predictable foreign direct investment (FDI) policy could help meet India's growing capital requirements," Joshi said.

A predictable FDI policy assumes greater significance in the context of India's termination of around 60 bilateral investment treaties (BITs) in 2016. Net FDI inflows into India have also slowed sharply over the past four years, falling from an annual average of around $40 billion between FY20 and FY22 to $7.65 billion in FY26, according to Reserve Bank of India data.

The government has initiated work towards a more predictable FDI policy and is likely to introduce an updated model BIT soon. Sitharaman had announced a review of India's model BIT in the FY26 Budget.

Having addressed structural gaps, the government also needs to continue streamlining existing reforms, economists said.

"While reforms were announced last year in the goods and services tax (GST), streamlining must continue there: the government is yet to bring petroleum products under GST," Joshi said. "The reform process should also focus on reducing compliance burdens and making implementation more uniform across states," he added.

On labour reforms, the government should wait and assess the impact of the four labour codes before embarking on another round of changes, Bhanumurthy said.



PM NARENDRA MODI IN HIS I-DAY SPEECH IDENTIFIED SEVEN STREAMS OF STRENGTH TO DRIVE INDIA'S NEXT ECONOMIC CHANGE




## President, PM, Top BJP Leaders Pay Tributes to Vajpayee on his Death Anniv

**NEW DELHI:** President Droupadi Murmu, Prime Minister Narendra Modi and senior BJP leaders paid tributes to former prime minister Atal Bihari Vajpayee on his death anniversary, emphasising his unparalleled role in India's progress. The leaders visited Vajpayee's memorial, 'Sadaiv Atal', located on the banks of the Yamuna in the national capital, to pay their floral tributes. Union home minister Amit Shah unveiled a statue of Vajpayee in the Chittorgarh district of Rajasthan. The Delhi government launched 25 new 'Atal Canteens' to provide hygienic, subsidised meals to low-income families. Vajpayee, the first BJP leader to become prime minister, was born on December 25, 1924, in Gwalior and died on August 16, 2018, in New Delhi. Modi described Vajpayee as an extraordinary statesman with remarkable vision who dedicated his life to serving the nation. "Remembering Atalji on his 'punya tithi'. An extraordinary statesman blessed with remarkable vision, he dedicated his life to the service of our nation," Modi said. He added that Vajpayee's words and efforts inspired generations and that his leadership significantly strengthened the country. "His focus on good governance and public welfare will always continue to guide us," he said. – PTI

PHOTO JUNCTION

# President calls youth valuable asset, bats for exam reforms

RAJESH KUMAR THAKUR @New Delhi

PRESIDENT Droupadi Murmu, in her address to the nation on Friday on the eve of the 80th Independence Day, reiterated the government's commitment to examination reforms. She said 65% of the country's total population is under 35. "This population is our most valuable asset. A team with an average age of just 28 years has successfully launched a rocket, beginning a new phase in space exploration."

Murmu said examination reforms had been undertaken as students are architects of India's future. "Collective efforts from all are necessary for students' present and future security," she asserted.

"Public examinations open the doors of opportunities for students," she said, adding that reforms aim to "completely curb the use of unfair means" and make exams "more transparent, secure and reliable for the youth."

The President said youth are talented, committed and skilled, citing innovative solutions by people at the grassroots level. Government initiatives are creating opportunities. "By gaining information about these opportunities, our people can choose new paths to success. Youth well-being forms the foundation of India's future." Families and society must ensure youth move forward with enthusiasm.

Murmu said the number of senior citizens is steadily rising. "Free healthcare facilities worth ₹5 lakh per year are available to approximately 6 crore senior citizens aged 70 years and above." Society must remain sensitive towards them and uphold self respect.

The President hailed the bravery of the armed forces, heritage development. "We take pride in the Indian tradition of triumphing over adversity."

Talking about the Indus Water Treaty, she said that suspending the treaty, originally signed with a nation that harbours terrorism, was a decisive step taken in the interest of the country and particularly for the welfare of farmers.

Speaking about the responsibilities of public representatives, she said, "Giving voice to the aspirations of the people is the duty of their representatives in the legislature. The Executive is responsible for implementing policies that serve the interest of the nation and its people. It is the duty of every person associated with the judicial system to ensure that no one is deprived of justice due to lack of resources".

Murmu also spoke about India's economic growth, saying the country is projected to grow at more than twice the average global growth rate despite global warfare and instability.

She hailed parts of the country becoming Naxal free, women's contribution to nation-building and India accounting for more than half of the world's real-time digital transactions. Stating that India is moving towards Viksit Bharat by 2047 with everyone's contribution, she said, "In today's India, each person can dream of big and can achieve it also."

On foreign policy, she said, "Our foreign policy is rooted in the national interest. Peace, cooperation, dialogue, and the ideal of Vasudhaiva Kutumbkam (the world is one family) are the pillars of our foreign policy." India has entered Free Trade Agreements with countries. "We are playing a leading role among the nations of the Global South and our stature on the global stage has risen."

The President said India believes in a rules-based international order and seeks representation in multilateral organisations, including the United Nations. "This effort of ours is receiving strong support from many countries," she asserted.





# "ప్రాచీన బౌద్ధ క్షేత్రం సారనాథ్"
## ఇప్పుడు యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం

*దక్షిణ కొరియాలోని బుసాన్‌లో జరిగిన ప్రపంచ వారసత్వ కమిటీ 48వ సమావేశంలో, భారతదేశానికి చెందిన "ప్రాచీన బౌద్ధ క్షేత్రం సారనాథ్"ను 2025-26 ఏడాదికి గాను యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చారు. ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్న భారతదేశ 45వ ప్రదేశం ఇది. ఈ అంతర్జాతీయ గౌరవం సాంస్కృతిక వారసత్వం, అద్భుతమైన వాస్తుశిల్పం, ప్రాంతీయ గుర్తింపు, చారిత్రక కొనసాగింపుతో కూడిన భారతదేశ వైవిధ్యభరితమైన సంప్రదాయాలను చాటిచెబుతోంది.*

- ఈ ప్రపంచ వారసత్వ జాబితాలో భారత్ కు చెందిన 45 ప్రదేశాలు చోటును కలిగి ఉన్నాయి. అత్యధిక ప్రపంచ వారసత్వ ప్రదేశాలను కలిగిన దేశాల క్రమంలో భారత్ ప్రపంచంలో ఆరో స్థానంలో, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో రెండో స్థానంలో నిలిచింది.

> ఉత్తరప్రదేశ్‌లోని సారనాథ్ యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేరడం ప్రతి భారతీయుడికి ఎంతో గర్వకారణం. ఇది ఎంతో సంతోషకరమైన విషయం. జ్ఞానం, కరుణ, సామరస్యాలకు సంబంధించిన శాశ్వత సందేశంతో ప్రపంచం మొత్తానికి స్ఫూర్తినిచ్చే గౌతమ బుద్ధునితో సారనాథ్‌కు గాఢమైన అనుబంధం ఉంది. ఈ గౌరవం భారతదేశ లోతైన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఘనంగా చాటుతుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న మరింత మంది ప్రజలను సారనాథ్‌ను సందర్శించేలా, గౌతమ బుద్ధుని ఆదర్శాలతో మమేకమయ్యేలా ప్రేరేపిస్తుంది.
>
> *నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి*




న్యూ ఇండియా
**సమాచార్**
పక్ష పత్రిక

**RNI NO.: DELENG/2020/78829 SEPTEMBER 01-15, 2026**

RNI Registered No DELENG/2020/78811 (Publishing Date: August 20, 2026 Pages: 46)

**EDITOR IN CHIEF**
**Dhirendra Ojha**
Principal Director General
Press Information Bureau, New Delhi

**PUBLISHER:**
**Kanchan Prasad**
Director General, on behalf of
Central Bureau Of Communication

**PUBLISHED FROM:**
Room No–278, Central Bureau Of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003